FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :120 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ శనివారం- 20 -డిసెంబర్ - 2025

# విజయవాడ-విశాఖ ఎయిరిండియా విమానం రద్దు




- విజయవాడ నుంచి విశాఖ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం రద్దు
- టేకాఫ్‌కు ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్
- ప్రయాణికుల భద్రత ద ృష్ట్యా సర్వీసును నిలిపివేసినట్లు ప్రకటన
- ప్రయాణికులకు హోటల్ వసతి, టికెట్ రీఫండ్ అప్పన్లు
- ఇటీవల ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ తలెత్తుతున్న సమస్యలు

విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాన్ని చివరి నిమిషంలో రద్దు చేశారు. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ నిర?యం తీసుకున్నట్లు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాల్లోకి వెళితే, విమానం బయలుదేరడానికి ముందు నిర్వహించే తనిఖీల్లో పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించారు. మిగతా..2లో

# హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా



- పాతబస్తీలో 7 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- భూమి విలువ రూ.400 కోట్లు ఉంటుందని అంచనా
- దశాబ్దాలుగా కబ్జాలో ఉంచిన వారిని ఖాళీ చేయించిన అధికారులు
- హైడ్రా చర్యలపై స్థానిక ప్రజల హర్షం
- చెరువు, నాలాలను కూడా పునరుద్ధరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీలో దశాబ్దాలుగా కబ్జాలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది. సుమారు రూ.400 కోట్ల విలువైన 7 ఎకరాల స్థలాన్ని హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అథారిటీ (హైడ్రా) శుక్రవారం స్వాధీనం చేసుకుంది. కోర్టు కేసులు, పోలీసు ఫిర్యాదులను సైతం లెక్కచేయకుండా ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన మిగతా..2లో

# ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం



- ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు
- ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు.

హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా..2లో

## పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు

# తాకట్టు పెట్టిన హరీశ్ రావు

- పేద టైలర్ కుమార్తె పీజీ వైద్య విద్యకు ఆర్థిక కష్టాలు
- ఆదుకునేందుకు ముందుకొచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావు
- సొంత ఇంటిని తాకట్టు పెట్టి రూ. 20 లక్షల లోన్ మంజూరు
- వ్యక్తిగతంగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం
- హరీశ్ రావు దాత ృత్వంపై సర్వత్రా ప్రశంసలు



మిగతాది 2లో

హైదరాబాద్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఓ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థిక సమస్యలు అడ్డురావడంతో, తన సొంత ఇంటినే బ్యాంకులో మార్టిగేజ్ చేసి విద్యా రుణం ఇప్పించారు. రాజకీయ నేతగా మాత్రమే కాకుండా మానవతావాదిగా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన టైలర్ కొంక రామచంద్రం కుమార్తె మమత ఎంబీబీఎస్ పూర్తి చేశారు. తాజాగా పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర?త సాధించి, మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో

## అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో

# రాజీనామా చేయించు



- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్

హైదరాబద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. మిగతా..2లో

## 20ఏళ్ల పథకాన్ని ఒక్కరోజులోనే

# కూల్చిన మోదీ సర్కార్



- మన ప్రధానికి ఆ వ్యాధి!: కాంగ్రెస్
- ప్రధాని మోదీపై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు

ఢిల్లి : 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్'(వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ప్రస్తుతం ప్రధాని 'అక్యూట్ ఎక్రోనిం-ఐటిస్' అనే వ్యాధిలో బాధపడుతున్నారని వ్యాఖ్యనించింది. 20 ఏళ్ల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని(ఎంజీనరేగా) మోదీ ప్రభుత్వం మిగతా..2లో

# నియామకాల్లో పారదర్శకత ముఖ్యం

హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీ వేదికగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సు శనివారం ముగియనుంది. దీనికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాక ృష?న్ హాజరుకానున్నారు.



హైదరాబాద్, డిసెంబర్ 19: నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై ద ృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. మిగతా..2లో

## ఎక్స్‌లో మోదీ మార్క్

# టాప్ 10 లైక్డ్ ట్వీట్లలో 8 ప్రధాని ఖాతావే!

- గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్స్ సాధించిన టాప్ 10 ట్వీట్లలో 8 ప్రధాని మోదీ పోస్టులే
- మోస్ట్ లైక్డ్ ఫీచర్‌లో ఇతర రాజకీయ నేతలకు చోటు లేదు!



ఢిల్లి : గత 30 రోజులుగా సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్?లో ప్రధాని నరేంద్ర మోదీ పోస్టులు భారీ స్థాయిలో స్పందన పొందు తున్నాయి. భారత్‌లో అత్యధికంగా లైక్స్ వచ్చిన టాప్ 10 ట్వీట్లలో ఎనిమిది ట్వీట్లు ప్రధాని మోదీ ఖాతా నుంచే రావడం విశేషం. ఎక్స్ తాజాగా తీసుకొచ్చిన మోస్ట్ లైక్డ్ ఫీచర్ ప్రకారం, ఆ జాబితాలో మోదీ తప్ప మరే ఇతర రాజకీయ నేత పోస్టులు చోటు దక్కించుకోలేకపోయాయి.

### పుతిన్?కు భగవద్గీత అందించిన ట్వీట్ టాప్?!

ఆ జాబితాలో అత్యధిక మిగతా..2లో

## జనసేన ఎమ్మెల్యేలతో

# పవన్ కల్యాణ్ సమీక్ష




- నియోజకవర్గాల అభివ ృద్ధి, సమస్యలపై ప్రధానంగా చర్చ
- 9 మంది శాసనసభ్యులతో ముఖాముఖి భేటీలు
- మండలి బుద్ధ ప్రసాద్‌తో మొదలైన సమావేశాల పరంపర

అమరావతి : డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు.

## సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల

# నిర్మాణానికి తెలంగాణ అనుకూలం

- ఐమ్యాక్స్‌లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివెల్ ప్రారంభం
- ఫెస్ట్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి
- రేపు, ఎల్లుండి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్ట్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సినిమాలు సులభంగా, సౌకర్యవంతంగా నిర్మించుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో సినిమా, టెలివిజన్ ఎకో సిస్టంను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఇక్కడ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు ఒక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. యువ ప్రతిభావంతులను వెలికితీయడానికి, కొత్త ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి లఘు చిత్రాలు దోహదపడతాయని ఆయన అన్నారు. సినిమాలలో ప్రజల సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. దాదాపు 10 దేశాల నుంచి 700కు పైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా, జ్యూరీ సభ్యులు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తారు.

## ఎవరికి ఎప్పుడు ముహూర్తం

# పెట్టాలో నాకు తెలుసు

- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



అమరావతి : చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో 'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## విజయవాడ-విశాఖ ఎయిరిండియా విమానం రద్దు

దీంతో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విమానాన్ని తిరిగి ర్యాంప్ వద్దకు తీసుకువచ్చారు. అనంతరం, ముందుజాగ్రత్త చర్యగా విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. విమానం రద్దు కావడంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు సంస్థ పేర్కొంది. ప్రయాణికులందరికీ హోటల్‌లో వసతి, భోజన సదుపాయాలు కల్పించామని వెల్లడించింది. అలాగే, టికెట్ డబ్బులు పూర్తిగా వెనక్కి తీసుకోవడం (ఫుల్ రిఫండ్) లేదా మరో విమానంలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం వంటి ఆప్షన్లు అందించినట్లు వివరించింది. ఈ వారం ప్రారంభంలో కూడా జెడ్డా నుంచి కోజికోడ్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టైరు దెబ్బతినడంతో కొచ్చిలో అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. జెడ్డా విమానాశ్రయంలోని రన్‌వేపై ఉన్న ఏదో వస్తువు తగలడం వల్ల ఈ సమస్య తలెత్తిందని అప్పట్లో సంస్థ పేర్కొంది. మరోవైపు, ఉత్తర భారతదేశంలో పొగమంచు కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం కలగొచ్చని ప్రయాణికులకు సూచనలు జారీ చేస్తోంది.

## ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

"ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

## నియామకాల్లో పారదర్శకత ముఖ్యం

శుక్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ చైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఈ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిషు?దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారం (20-12-2025)తో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష?న్ హాజరుకానున్నారు.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

ఇనుప రేకుల ప్రహరీని తొలగించి, ఆ స్థలం ప్రభుత్వానిదని బోర్డులు ఏర్పాటు చేశారు. బండ్లగూడ మండలం, కందికల్ గ్రామంలోని మహమ్మద్‌నగర్-లలితాబాగ్ ప్రాంతంలో సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే 2 ఎకరాలు కబ్జాకు గురై నివాసాలు వెలిశాయి. మిగిలిన 7 ఎకరాలను ఆర్. వెంకటేష్ కుటుంబ సభ్యులు, వారి నుంచి కొనుగోలు చేశానని చెబుతున్న పట్టాభి రామిరెడ్డి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ప్రకారం ఇక్కడ ఒక చెరువు ఉండేదని, దానిని కబ్జాదారులు మట్టితో పూడ్చివేశారని అధికారులు గుర్తించారు. ఈ ఆక్రమణలపై గతంలో రెవెన్యూ అధికారులు భవానీ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని తమదని వాదిస్తూ కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు ఆక్రమణదారులకు న్యాయస్థానం కోటి రూపాయల జరిమానా కూడా విధించింది. అయినప్పటికీ వారు భూమిని ఖాళీ చేయలేదు. తాజాగా హైడ్రా అధికారులు పోలీసు బందోబస్తు మధ్య కబ్జాదారుల చెర నుంచి భూమిని విడిపించారు. ఈ చర్యపై స్థానికులు, కుమ్మరివాడి పీస్ వెలోర్ సొసైటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక్కడి చెరువు, నాలాలను పునరుద్ధరిస్తే వరద ముప్పు తప్పుతుందని స్థానికులు కోరుతున్నారు.

## జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష

శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది. ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు. ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష, నిమ్మక జయకృష, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

## పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

కన్వీనర్ కోటాలో సీటు దక్కించుకున్నారు. అయితే, ఏటా రూ. 7.50 లక్షల ఫీజు చొప్పున మూడేళ్లపాటు చెల్లించాల్సి ఉండగా, ఆ కుటుంబం అంత పెద్ద మొత్తాన్ని భరించే స్థితిలో లేదు. బ్యాంకులు కూడా ఆస్తులు లేకుండా రుణం ఇచ్చేందుకు నిరాకరించాయి. ఫీజు చెల్లింపు గడువు దగ్గర పడటంతో ఏం చేయాలో తెలియక వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ కష్టాన్ని మమత తండ్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. సమయం తక్కువగా ఉండటంతో సిద్దిపేటలోని తన నివాసాన్ని యూనియన్ బ్యాంకులో మార్టిగేజ్ చేసి రూ. 20 లక్షల విద్యా రుణం మంజూరు చేయించారు. అంతేకాకుండా హాస్టల్ ఫీజుల కోసం మరో లక్ష రూపాయలను తన సొంత నిధుల నుంచి అందించి ఆ విద్యార్థిని చదువుకు భరోసా ఇచ్చారు. హరీశ్ రావు తన ఇంటిని తాకట్టు పెట్టడం ఇది తొలిసారి కాదు. గతంలో సిద్దిపేట ఆటో కార్మికుల సంక్షేమం కోసం కూడా ఇలాగే తన ఇంటిని మార్టిగేజ్ చేసి, వారి కోసం 'ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ' ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఒక నిరుపేద విద్యార్థిని డాక్టర్ కావాలన్న కలను సాకారం చేసేందుకు హరీశ్ రావు చూపిన చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృషా?రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## మెదడుకు మైక్రాన్ చికిత్స!

మానవ శరీరంలోని గుండె, కళ్లను అత్యంత సూక్ష్మస్థాయిలోనూ వైద్యులు చూడగలుగుతున్నారు.. చికిత్సలు చేస్తున్నారు. మరి.. మెదడును అంతే సూక్ష్మ స్థాయిలో చూడగలుగుతున్నారా..? అంటే లేదనే సమాధానం వస్తోంది. కపాలంలో ఉండే ఈ భాగంపై విస్తృతస్థాయి సూక్ష్మ పరిశోధనలు లేకపోవడమే అందుకు కారణం. దీన్ని ఐఐటీ మద్రాస్ సవాల్‌గా తీసుకుని పరిశోధనలు సాగిస్తూ.. పురోగతి సాధిస్తోంది. ఐఐటీ మద్రాస్‌లోని సుధా గోపాలకృష?న్ బ్రెయిన్ సెంటర్ (ఎస్‌జీబీసీ) కీలక పరిశోధనల దిశగా అడుగులు వేస్తోంది. మెదడు లోపలి పొరల్లో కణజాల ఆకృతి ఎలా ఉంది? సాధారణ వ్యక్తుల్లో, జబ్బుపడిన వారిలో వస్తున్న మార్పులేంటనేది అత్యంత సూక్ష్మంగా పరిశీలన చేస్తున్నారు. 3డీ ఇమేజీల్ని తీస్తున్నారు. అమెరికాకు చెందిన పరిశోధకులతో పాటు వేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, బెంగళూరు నిమ్‌హాన్స్, చెన్నై సవిత మెడికల్ కాలేజీ, మెడిస్కాన్ తదితర సంస్థలతో కలిసి ఈ పరిశోధనల్ని విస్తృతం చేశారు. ఎస్‌జీబీసీ పరిశోధకుల ప్రకారం.. ప్రస్తుతం మెదడులోని భాగాల్ని ఎంఆర్ఐ ద్వారా చూడగలుగుతున్నారు. ఇందులో మిల్లీమీటర్ల స్థాయి వరకే చూడొచ్చు. మెదడులోని కణజాలాల్ని బాగా చూడాలంటే మైక్రాన్ల సైజుకు వెళ్లాలి. ఒక్కో కణజాలం 5-10 మైక్రాన్లు ఉంటుంది. అంటే మానవుని వెంట్రుకలో 5-10వ వంతు.

## కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ

మొదటి పేజి తరువాయి

అందించి ఏపీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మూడు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వాలన్నారు. సాస్కి కింద రెండో విడత రూ.10,054 కోట్ల నిధులు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాల నిర్మాణానికి నిధులు కీలకమన్నారు.నిధులు కీలకం: రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.41 వేల కోట్ల ఆర్థిక సహకారం అవసరమని, కేంద్ర బడ్జెట్‌లో రాయలసీమ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్యాకేజీ ప్రకటించాలని ప్రతిపాదించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును 3 దశలుగా చేపట్టేందుకు అయ్యే వ్యయాన్ని వివరిస్తూ ఆర్థికమంత్రికి సీఎం లేఖ అందించారు. ప్రాజెక్టును చేపట్టేందుకు ఇప్పటికే జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రాథమిక ప్రాజెక్టు రిపోర్టును కూడా కేంద్ర జలశక్తి శాఖకు సమర్పించినట్లు తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రితో చర్చలో భాగంగా ఆయన పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదల గురించి మాట్లాడారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. అదనంగా రూ.1,000 కోట్ల ప్రతిపాదన: రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర?యాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. షిప్‌బిల్డింగ్ రంగం బలోపేతం: కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా, ఆయుష్ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్‌ను కలిసిన సీఎం చంద్రబాబు దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై చర్చించారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగం బలోపేతం చేయాలని వినతి పత్రం అందజేశారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని, దాని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టు కోసం 3,488 ఎకరాల భూమి



సమకూర్చేందుకు అంగీకారం లభించిందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ సిద్ధమైందన్నారు. ఫేజ్-1లో చేపట్టిన 4 ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలని కోరారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదన్నారు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందని తెలిపారు. వాడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి, సహా సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని విరించారు. కేంద్ర మంత్రి మనోహర్?లాల్? ఖట్టర్?తో సీఎం: అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు ఆమోదించాలని కోరారు. సవరించిన డీపీఆర్‌లను కేంద్రం ఆమోదానికి పంపినట్లు చంద్రబాబు తెలిపారు. విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. హరిదీప్‌సింగ్ పురితో సీఎం చంద్రబాబు: కేంద్ర పెట్రోలియం మంత్రి హరదీప్‌సింగ్ పురితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈక్రమంలో నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ శంకుస్థాపనకు ఆహ్వానించారు. అది రూ.96,862 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద ఇంధన ప్రాజెక్టుగా నిలుస్తుందని వివరించారి. దానికోసం రాష్ట్రం ఇప్పటికే 6 వేల ఎకరాలు, ప్రోత్సాహకాలు ప్రకటించిందన్న చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ విజయవంతంగా పూర్తయ్యిందని, పర్యావరణ అనుమతులు కూడా త్వరలోనే రానున్నాయన్నారు. ప్రాజెక్ట్ అన్ని దశల్లో వేగంగా ముందుకు సాగుతోందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉద్యోగావకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గణనీయమైన తోడ్పాటు లభించనుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.'నబీన్ నాయకత్వంలో బీజేపీ మరింత అభివృద్ధి చెందాలి': బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నబీన్‌ను కలిసిన సీఎం చంద్రబాబు అతడికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త అధ్యక్షుడు నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదమన్నారు. నబీన్?ను కలవడం ఆనందంగా ఉందని ఆయన యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. నితిన్ నబీన్‌కు మనసూర్తిగా అభినందనలు తెలుపుతున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. ఆ తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. "ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. మనదేశానికి ఇది చాలా కీలకమైన సమయం. భారత్ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తించే స్థాయికి మోదీ తీసుకెళ్లారు. అభివృద్ధి, సంస్కరణలతో భారత్‌ను ప్రపంచం గుర్తించే స్థాయికి చేర్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్? అది నరేంద్ర మోదీ." - చంద్రబాబు, ముఖ్యమంత్రి టీడీపీ ఎంపీలతో సీఎం చర్చ : రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్‌కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైఎస్సార్సీపీకి దొరికిందన్నారు. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదని, కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారని ధ్వజమెత్తారు. కానీ అది కూడా ఫెయిలైందని, ఢిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని చెప్పారు. బొబ్బిలి వీణతో సత్కారం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్న తర్వాత విమానాశ్రయంలో చంద్రబాబును ఎంపీలు ఘనంగా సన్మానించారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎంపిక కావడంపై శుభాకంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబును బొబ్బిలి వీణతో తెలుగుదేశం పార్టీ ఎంపీలు సత్కరించారు. ఈ సందరర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు పుట్టిన రోజు శుభాకాంక్షలను సీఎం తెలియజేశారు. విమానాశ్రయంలోనే రామ్మోహన్‌నాయుడితో సీఎం కేక్ కట్ చేయించారు.

## ఎక్స్‌లో మోదీ మార్క్- టాప్ 10 లైక్డ్ ట్వీట్లలో 8 ప్రధాని ఖాతావే!

మొదటి పేజి తరువాయి

లైక్స్ సాధించిన ట్వీట్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ భగవద్గీత ప్రతిని బహూకరించిన సందరానికి సంబంధించినది. భారత్ పర్యటనలో భాగంగా పుతిన్‌కు గీతను అందజేస్తూ మోదీ చేసిన ఈ పోస్ట్‌కు ఏకంగా 6.7 మిలియన్ రీచ్, 2.31 లక్షల లైక్స్ వచ్చాయి. "రష్యన్ భాషలో భగవద్గీత ప్రతిని అధ్యక్షుడు పుతిన్‌కు అందించాను. గీత బోధనలు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ప్రేరణనిస్తాయి" అని ప్రధాని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

పుతిన్‌కు దిల్లీకి స్వాగతించిన వేళ!

అదే విధంగా, పుతిన్‌ను దిల్లీకి స్వాగతిస్తూ ప్రధాని చేసిన మరో ట్వీట్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌కు 10.6 మిలియన్ రీచ్, 2.14 లక్షల లైక్స్ లభించాయి. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌ను భారత్‌కు స్వాగతించడం ఆనందంగా ఉంది. ఈ రోజు, రేపు జరిగే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. ఇండియా రష్యా స్నేహం కాల పరీక్షను తట్టుకుని ప్రజలకు ఎంతో మేలు చేసింది" అని మోదీ పేర్కొన్నారు.

అయోధ్యలో ధ్వజారోహణ ఉత్సవం

ఇక అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయంలో జరిగిన ధ్వజారోహణ ఉత్సవంపై ప్రధాని చేసిన ట్వీట్ కూడా విశేష స్పందన దక్కించుకుంది. ఈ పోస్ట్‌కు 3.1 మిలియన్ రీచ్, 1.40 లక్షల లైక్స్ వచ్చాయి. "శ్రీరామ జన్మభూమి మందిరంలో ధర్మ ధ్వజారోహణ ఉత్సవాన్ని చూడటం కోట్ల మంది ఎదురుచూసిన క్షణం. అయోధ్యలో చరిత్ర సృష్టించబడింది. ఇది ప్రభు శ్రీరాముడు చూపిన మార్గంలో ముందుకు సాగేందుకు మరింత ప్రేరణనిస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

అభినందన ట్వీట్ కూడా టాప్ 10లో!

అదే విధంగా, ఇండియన్ బ్లైండ్ మహిళల క్రికెట్ జట్టు తొలి బ్లైండ్ మహిళల టీ20 ప్రపంచకప్ గెలుచుకున్న సందరర్భంగా ప్రధాని చేసిన అభినందన ట్వీట్ కూడా టాప్ 10లో చోటు దక్కించుకుంది. ఈ పోస్ట్‌కు 5.5 మిలియన్ రీచ్, 1.47 లక్షల లైక్స్ వచ్చాయి. "తొలి బ్లైండ్ మహిళల టీ20 వరల్డ్‌కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత బ్లైండ్ మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు. సిరీస్‌లో ఓటమి లేకుండా నిలవడం మరింత ప్రశంసనీయం. ఇది కష్టపడి సాధించిన గొప్ప విజయానికి నిదర్శనం" అని మోదీ కొనియాడారు. వీటితోపాటు మరికొన్ని ట్వీట్లు కూడా ఉన్నాయి.

### 29కు చేరిన పురస్కారాల సంఖ్య

ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన ఇటీవల ముగించుకుని దిల్లీ వచ్చారు. ఆ సమయంలో రెండు దేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నరు. దీంతో ప్రధాని మోదీకి లభించిన విదేశీ అత్యన్నత పౌర పురస్కారాల సంఖ్య 29కు చేరింది. ఇది ఆయన వ్యక్తిగత



దౌత్యనైపుణ్యానికి, అంతర్జాతీయ వేదికపై భారత్?కు పెరుగుతున్న ప్రభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటి వరకు మోదీ ఇథియోపియా 'గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా', నమీబియా- 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్షియా మిరబిలిస్', బ్రెజిల్- 'గ్రాండ్కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదర్న్ క్రాస్', ట్రినిడాడ్ అండ్ టొబాగో- 'ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్', ఫ్రాన్స్- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్', రష్యా- 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్', అమెరికా- 'లెజియన్ ఆఫ్ మెరిట్', సౌదీ అరేబియా- 'ఆర్డర్ ఆఫ్ కింగ్ అబ్దుల్ అజీజ్', యూఏఈ- 'ఆర్డర్ ఆఫ్ జాయెద్', ఈజిప్ట్- 'ఆర్డర్ ఆఫ్ ది నైల్', భూటాన్- 'ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యాల్పో', శ్రీలంక- 'మిత్ర విభూషణ', పాలస్తీనా, అఫ్గానిస్థాన్, కువైట్, మాల్దీవులు, సహా అనేక దేశాల నుంచి పురస్కారాలు అందుకున్నారు.

## 20ఏళ్ల పథకాన్ని ఒక్కరోజులోనే కూల్చిన మోదీ సర్కార్

మొదటి పేజి తరువాయి

ఒక్క రోజులోనే కూల్చివేసిందని ఆరోపించింది. సరిగ్గా పరిశీలించకుండానే పార్లమెంట్?లో వీబీ జీ రామ్? జీ 2025 బిల్లుకు ఆమోదం పొందిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అంతేకాకుండా దీనిని గ్రామ వ్యతిరేక బిల్లుగా అభివరి?ంచారు ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'ఈ కొత్త పథకం హక్కుల, డిమాండ్ ఆధారిత హామీని కూల్చివేసింది. దిల్లీ నుంచి నియంత్రించే రేషన్ పథకంగా మారుస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల బలాన్ని బలహీనపరచడం, అధికారాన్ని కేంద్రీకరించడం, ఆపై సంస్కరణల పేరుతో నినాదాలను అమ్ముకోవడమే ప్రధాని మోదీ లక్ష్యాలు. నరేగా పథకం వల్ల దోపిడీ బాధ, వలసలు తగ్గాయి. వేతనాలు పెరిగి, పరిస్థితులు మెరుగుపడ్డాయి. అదే సమయంలో గ్రామీణ మౌలిక సదుపాయాలను నిర్మించి పునరుద్ధరించాయి. ఆ పరపతిని ఈ ప్రభుత్వం విఛిన్నం చేయాలనుకుంటోంది. కొవిడ్ సయమంలో నరేగా అంటే ఏమిటో చూశాం. ఆ సయమంలో జీవనోపాధి లేనప్పుడు కోట్లాది మంది ఆకలి, అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడింది. ఇది మహిళలకు ఎక్కువగా సహాయపడింది. బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలనే ప్రతిపక్ష డిమాండ్ తిరస్కరించబడింది. కోట్లాది మంది కార్మికులను ప్రభావితం చేసే గ్రామీణ సామాజిక ఒప్పందాన్ని తిరిగి మార్చే చట్టాన్ని కమిటీ పరిశీలన, నిపుణుల సంప్రదింపులు, ప్రజా విచారణలు లేకుండా ఎప్పటికీ అమలు చేయకూడదు. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన పేదరిక నిర్మూలన, సాధికారత కార్యక్రమాలలో నరేగా ఒకటి. ఈ ప్రభుత్వం గ్రామీణ పేదల చివరి రక్షణ రేఖను నాశనం చేయనివ్వం. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా దేశవ్యాప్తంగా ఒక ఫ్రంట్‌ను నిర్మించడానికి మేం కార్మికులు, పంచాయతీలు, రాష్ట్రాలతో కలిసి నిలబడతాం' అని రాహుల్ గాంధీ పోస్ట్?లో రాసుకొచ్చారు.

### పేదలకు హానికరం : ప్రియాంక గాంధీ

జీ రామ్? జీ పథకం పేదలను చాలా హానికరమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. నరేగా పథకం దాని నిర్మాణ విధానం కేంద్రం 90శాతం నిధులను చెల్లించింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. పేదలకు, ఉపాధి పొందడంలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు మద్దతు. 20 ఏళ్లుగా ఇది పేద ప్రజలకు ముఖ్యంగా ఏమీ లేని వారికి సహాయం చేసిన మంచి పథకాల్లో ఒకటి. ఇప్పుడు ఈ కొత్త బిల్లు రూపంలో మీరు కేంద్ర నుంచి వచ్చే నిధుల కేటాయింపులు తగ్గించినప్పుడు రాష్ట్రాలు దానిని భరించలేవు. దీని అర్థం అసలు పథకమే అనవసరం. అలాగే చాలా హానికరం అవుతుంది' అని ప్రియాంక గాంధీ విమర్శించారు.

### 'బిల్లు ఆమోదం పొందడం దురదృష్టకరం'

ప్రధాని తీవ్రమైన ఎక్రోనిం ఐటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్?ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్?లో కార్టూన్ పోస్ట్ చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం అన్నారు. 'ఈ బిల్లు జాతిపిత స్మృతిని అవమానిస్తోంది. మహాత్మా గాంధీ - జాతిపిత పేరు మీదుగా ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏకు ఆ పేరు పెట్టారు. ఇప్పుడు, వారు వీబీ-జీ రామ్ జీ అనే కొత్త పేరుతో ముందుకు వచ్చారు. ఇది నాలుక తిరగని, చెత్త అక్షరాల సమ్మేళనం' అని ఆరోపించారు.

## అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

మొదటి పేజి తరువాయి

కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్‌పై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపును చూసి కాంగ్రెస్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. ఓటమి పాలైన అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపూరిత పదవుల కోసం వారు పాకులాడుతున్నారని ఆరోపించారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడటమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని



సూచించారు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని, వాటిని ఆపే అధికారం ముఖ్యమంత్రితో సహా ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే పోరాడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనవరిలో ఎన్నికలు వస్తే ఆ దిశగా ముందుకు సాగుదామని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కొత్త గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసుకుందామని తెలిపారు. యువతకు, సీనియర్లకు సమానంగా అవకాశాలు కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.

# సంపాదకీయం

## హే రామ్ పని హక్కు పాలకుల దయా

ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (క్లుప్తంగా జీ రామ్ జీ) బిల్లును ప్రవేశపెట్టింది. ఈ కొత్త బిల్లు, చట్టబద్ధమైన పనిహక్కును కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై ఆధారపడ్డ ఒక విచక్షణాయుతమైన సహాయంగా తగ్గించివేసింది. హక్కు ఆధారిత పథకంను కూల్చివేసి దాని స్థానంలో నియంత్రిత ఉపాధి పథకాన్ని ప్రతిపాదించింది. రాజ్యాంగ విలువలు అయిన హుందా, జీవనోపాధి భద్రత, వికేంద్రీకరణను నిర?యాత్మకంగా కుదించివేసింది. మహాత్మాగాంధీ మరొకసారి ఒక గాడ్సే చేతుల్లో ప్రతీకాత్మకంగా హతమయ్యారు. చట్టబద్ధమైన ప్రజల హక్కును రూపుమాపి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే, నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టడం యాదృఛికే పరిణామం కానేకాదు. 'ఉపాధి హామీ' పట్ల చాలా కాలంగా చూపుతున్న వ్యతిరేకతకు పరాకాష్ట' జీ రామ్ జీ బిల్లు. ఈ వ్యతిరేకత 2014లోనే వ్యక్తమయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పార్లమెంటులో 'ఒక మహావైఫల్యం'గా 'ఉపాధి హామీ'ని కొట్టివేశారు. తదాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ, లబ్ధిదారులకు వేతనాల చెల్లింపును జాప్యం చేస్తూ, టెక్నోక్రాటిక్ నియంత్రణలు విధిస్తూ ఇత్యాది చర్యలతో ఆ సంక్షేమ పథకాన్ని క్రమంగా నిరర్థకం చేస్తూ వస్తోంది. డిమాండ్ ఆధారిత 'ఉపాధి హామీ' పథకాన్ని బలహీనపరిచేందుకు ఒక దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రయత్నాలు' బిల్లుతో పరిపూర్తి అయ్యాయి, సందేహం లేదు. 'ఉపాధి హామీ' పరివర్తనాత్మక శక్తికి, గ్రామీణ జీవనంలో అది సాధించిన మౌలిక మార్పులకు నేను ప్రత్యక్ష సాక్షిని. 2 ఫిబ్రవరి 2006న అనంతపూర్ జిల్లాలో 'ఉపాధి హామీ'ని నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తొట్టతొలుత ప్రారంభించినప్పుడు నేను అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్నాను. ఉపాధిని డిమాండ్ చేసే హక్కు, సకాలంలో వేతనాల చెల్లింపును డిమాండ్ చేసే హక్కు, వేతన చెల్లింపుల్లో జాప్యం జరిగిన పక్షంలో నష్టపరిహారం కోరే హక్కు, పనుల కేటాయింపు వాటి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే హక్కు మొదలైనవి 'ఉపాధి హామీ' చట్టంలో ప్రధానాంశాలు. ఈ హక్కులను సంపూర?ంగా గౌరవించే వ్యవస్థాగత నిర్మాణాలకు రూపకల్పన చేయడం నా ఉద్యోగ విధులకు ఒక సవాల్ అవడమే కాకుండా ఒక పరిపూర? సంతృప్తిని కల్పించిన విధ్యుక్తధర్మ నిర్వహణ అది. ప్రారంభించిన తొలిరోజుల్లోనే ఉపాధి హామీ పథకం ప్రభావశీలత స్పష్టంగా గోచరమయింది. నాటి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలోను సామాజిక తనిఖీల వ్యవస్థీకరణ గ్రామీణ శ్రామికుల సాధికారతకు విశేషంగా దోహదం చేసింది. ఆ శ్రామికులలో అత్యధికులు పేదలు, మహిళలు. అయినా 'ఉపాధి హామీ' తమకు కల్పించిన సాధికారతతో వారు అధికారులను ప్రశ్నించారు, అవినీతిని బహిర్గతం చేశారు, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యం అపూర్వంగా అమలయింది. తతాలీతంగా సామాన్య పౌరులు స్థానిక పాలనా నిర?యాలను ప్రభావితం చేశారు. నిజమైన స్వపరిపాలనను సాధించుకున్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 'ఉపాధి హామీ'కి ఎటువంటి మినహాయింపులు లేని మద్దతునిచ్చారు. అన్నివిధాలా ప్రోత్సహించారు. ఎటువంటి రాజీలకు తావులేకుండా ప్రజల హక్కులను పరిరక్షించారు. ఆ సంక్షేమపథకం పేదల జీవితాలలో శ్రేయో వెలుగులను నిండుగా ప్రసరించేలా చేశారు.హే రామ్ పని హక్కు పాలకుల దయా ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ... ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (క్లుప్తంగా జీ రామ్ జీ) బిల్లును ప్రవేశపెట్టింది. ఈ కొత్త బిల్లు, చట్టబద్ధమైన పనిహక్కును కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై ఆధారపడ్డ ఒక విచక్షణాయుతమైన సహాయంగా తగ్గించివేసింది. హక్కు ఆధారిత పథకంను కూల్చివేసి దాని స్థానంలో నియంత్రిత ఉపాధి పథకాన్ని ప్రతిపాదించింది. రాజ్యాంగ విలువలు అయిన హుందా, జీవనోపాధి భద్రత, వికేంద్రీకరణను నిర?యాత్మకంగా కుదించివేసింది. మహాత్మాగాంధీ మరొకసారి ఒక గాడ్సే చేతుల్లో ప్రతీకాత్మకంగా హతమయ్యారు. చట్టబద్ధమైన ప్రజల హక్కును రూపుమాపి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే, నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టడం యాదృఛికే పరిణామం కానేకాదు. 'ఉపాధి హామీ' పట్ల చాలా కాలంగా చూపుతున్న వ్యతిరేకతకు పరాకాష్ట' జీ రామ్ జీ బిల్లు. ఈ వ్యతిరేకత 2014లోనే వ్యక్తమయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పార్లమెంటులో 'ఒక మహావైఫల్యం'గా 'ఉపాధి హామీ'ని కొట్టివేశారు. తదాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ, లబ్ధిదారులకు వేతనాల చెల్లింపును జాప్యం చేస్తూ, టెక్నోక్రాటిక్ నియంత్రణలు విధిస్తూ ఇత్యాది చర్యలతో ఆ సంక్షేమ పథకాన్ని క్రమంగా నిరర్థకం చేస్తూ వస్తోంది.

# పర్యాటకానికి గోవా పాఠం!



శీతాకాలం పర్యాటకుల స్వర్గధామం గోవా. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి కంచు విగ్రహాన్ని దక్షిణ గోవాలో ఆవిష్కరించారు. దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు ప్రక ృతి అందాలతో పాటు శ్రీరామచంద్రుణ్ని కూడా చూసి ముగ్ధులవుతున్నారు. ఈ వెలుగుల వెనక దట్టమైన చీకటి కూడా ఉంది. 64 ఏళ్ల కిందట సరిగ్గా ఇదే రోజున పోర్చుగీస్ వారి నుంచి విమోచన పొందిన గోవాకు ఇప్పుడు కావాల్సింది- డ్రగ్స్ దందా, దోపిడీలు, పర్యాటకులపై అత్యాచారాలూ వేధింపుల నుంచి నిజమైన విముక్తి! డిసెంబరు వచ్చిందంటే చాలు పర్యాటకులతో గోవా కిటకిటలాడిపోతుంది. ఆంధ్ర, తెలంగాణ, కరా?టక, మహారాష్ట్రలతో పాటు ఉత్తరాది కుర్రకారు సైతం గోవా వెళ్లడానికి ఆరాటపడిపోతుంటారు. ఐటీ ఉద్యోగులైతే అక్కడ పార్టీల కోసం ముందుగానే 'డేట్స్' ఫిక్స్ చేసేసుకుంటారు. ఈ సీజన్‌లో విదేశీ పర్యాటకులకూ కొదవుండదు. గోవాలోని పచ్చటి కొండలు, పాలనురుగు జలపాతాలు, ముచ్చటైన సాగర తీరాలు, పొడవాటి కొబ్బరి చెట్ల నడుమ వయ్యారాలు పోయే రహదారులు, శతాబ్దాల నాటి చర్చిలకు తోడు... ఎత్తయిన పైకప్పులూ బాల్కనీలూ ఉండే భవంతులు సైతం ఎవరినైనా ఇట్టే కట్టిపడేస్తాయి. అడుగడుగునా ప్రక ృతి సౌందర్యం, భారత-పోర్చుగీస్ సంస్క ృతుల సంగమమైన ఈ 'తూర్పురోమ్' చరిత్ర కూడా ప్రత్యేకమైనదే. 1510లో బీజాపుర్ సుల్తానుల చేతిలోంచి పోర్చుగీసు పాలనలోకి వెళ్లిపోయిన గోవాకు... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పద్నాలుగేళ్లకు గాని విమోచన లభించలేదు! నాలుగున్నర శతాబ్దాల తరబడి 'గోపకపట్టణ'లో తిష'వేసిన పోర్చుగీస్ పాలకులు దాన్ని భారత్‌లో విలీనం చేయడానికి ససేమిరా ఇష్టపడలేదు. అదిగోఇదిగో అంటూ కాలయాపనచేస్తూ రావడంతో, మరిక సహించబోమంటూ భారత్ 1961 డిసెంబరు 18న 'ఆపరేషన్ విజయ్' చేపట్టింది. త్రివిధ సేనలు 36గంటల పాటు సాగించిన దాడుల ధాటికి అక్కడి గవర్నర్ జనరల్ బిత్తరపోయారు. ఆ మరుసటి రోజే ఆయన లొంగిపోవడంతో గోవాతో పాటు పోర్చుగీస్ ఆధీనంలోని దమణ్ దీవ్‌లూ ఇండియా వశమయ్యాయి. అందుకే డిసెంబరు 19వ తేదీని గోవా విమోచన దినోత్సవంగా జరుపుతున్నారు.

### పారని నిజాం పాచిక!

ఆంగ్లేయులు ఇండియాకు స్వాతంత్ర్యం ప్రకటించడానికి సిద్ధమవుతున్న ఘడియలవి. దేశ నాయకులతో జోరుగా మంతనాలు సాగుతున్నాయి. ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకుంటున్న నాటి నిజాం పాలకుడూ, ప్రపంచ కుబేరుడైన మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు ఎటూ పాలుపోలేదు. స్వతంత్ర భారతంలో తన ఆటలు సాగవనీ, తన విదేశీ వాణిజ్యానికి దారులన్నీ మూసుకుపోవడం ఖాయమనీ ఆయనకు తెలుసు. దాంతో నిజాం- తన దూతగా నవాజ్ జంగ్‌ను లండన్‌లోని బ్రిటిష్ ఉన్నతాధికారి సర్ అలెగ్జాండర్ రోజర్స్ దగ్గరికి పంపాడు. ఆయన రాయబారంతో లండన్, లిస్బన్‌లలో పోర్చుగీస్ అధికారులతో రహస్య మంతనాలు సాగించాడు నిజాం. గోవాను తనకు అమ్మేయాలనీ, కనీసం లీజుకైనా ఇవ్వాలని ప్రతిపాదించాడు. గోవా నుంచి అరేబియా సముద్రం మీదుగా వ్యాపారం చేసుకుంటాననీ, ఎంత కావాలంటే అంత ఇస్తాననీ అభ్యర్థించాడు. కానీ, పోర్చుగీసు పాలకులు ససేమిరా కుదరదని చెప్పేశారు. తరవాత ఆ ప్రయత్నాలు కొంత ముందుకెళ్లినా అప్పటికి నిజాం ఊహించలేకపోయాడు- తన సంస్థానం కూడా స్వతంత్ర భారతంలో విలీనమైపోతుందని!

### పరువుమాస్తోంది అందుకే...

పోర్చుగీస్ వారి నుంచి విముక్తి పొందిన గోవా మొదట కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటూ వచ్చింది. 1987 మే 30న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. పర్యాటకమే ప్రధాన ఆదాయవనరుగా కలిగిన గోవా తలసరి ఆదాయంలోనూ, మానవాభివ ృద్ధి సూచీలోనూ ముందువరసలో నిలుస్తోంది. నిరుడు కోటి మందికి పైగా అక్కడ పర్యటించగా, వారిలో సుమారు నాలుగున్నర లక్షల మంది విదేశీయులున్నారు. దక్షిణాది వారు, ముఖ్యంగా తెలుగు పర్యాటకులు ఎక్కువగా నార్త్ గోవాలోని కాలన్‌గూట్, బాగా, అంజునా బీచ్‌లకు వెళుతుంటారు. చారిత్రక అగుండా చపోరా కోటలనూ చుట్టివస్తారు. పాత గోవాలోని చర్చిలు, మపుసా వంటి మార్కెట్లు అన్నా మనవారికి మహా సరదా. ఇప్పుడు శ్రీరాముడి మహావిగ్రహం దక్షిణ గోవాలోని పర్తగాలీలో కొలువుతీరింది కాబట్టి, ఇకపై అక్కడ కూడా పర్యాటకులు పెరుగుతారని అంచనా.పర్యటన సంగతి సరే... గోవాలోని ఐఐటీ, బిట్స్ పిలానీ, ఐఐఎం వంటి ప్రఖ్యాత సంస్థల్లో ఎంతోమంది తెలుగు విద్యార్థులు చదువుతున్నారు. ఉత్తర గోవాతో పోలిస్తే దక్షిణ గోవా కొంచెం భిన్నంగా ఉంటుంది. ఏకాంతం, ప్రశాంతత కోరుకునేవారు అక్కడి పాలోలెం, అగోడా బీచ్‌లలో కనిపిస్తారు. విదేశీయులు ఎక్కువగా వచ్చేది అక్కడికే. ఇప్పుడు చిక్కొచ్చిపడింది అక్కడే. విదేశీ వనితలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలతో గోవా పరువుమాస్తోంది. ఎక్కడో మొరాకో నుంచి వచ్చిన మహిళ తీవ్ర అస్వస్థతతో గోవా ఆస్పత్రిలోని ఐసీయూలో ఉంటే... అక్కడి వైద్యుడు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడంటే ఏమనుకోవాలి? 2019లో 9.4లక్షల మంది విదేశీ పర్యాటకులు పంజిమ్‌కు వస్తే, ఇప్పుడు అందులో సగంమందైనా రావడం లేదంటే అందుక్కారణం ఇలాంటి అక ృత్యాలే!

### తెలుగు రాష్ట్రాలకూ డ్రగ్స్ సరఫరా...

గోవాలో డ్రగ్స్ దందా, పర్యాటకులను దోచుకోవడం వంటి ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. బ్రెజిల్, నైజీరియా వంటి దేశాల నుంచి గోవాకూబీ అక్కడి నుంచి హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలకూ డ్రగ్స్ సరఫరా అవుతుండటం కలవరపరుస్తోంది. మొన్నీమధ్యే దర్యాప్తు నిమిత్తం గోవా వెళ్లిన తెలంగాణ యాంటీనార్కోటిక్స్ పోలీసులు అక్కడ ఓ నిందితుణ్ని పట్టుకుని రూ.1.25 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు ఏప్రిల్‌లో దక్షిణ గోవాలో రూ.43 కోట్ల విలువైన కొకైన్ పట్టుబడింది. గోవా పర్యాటకాన్ని పట్టిపీడిస్తున్న అత్యాచారాలూ వేధింపులూ ట్యాక్సీ దందాలూ డ్రగ్స్ మాఫియా నుంచి తక్షణమే బయటపడాలంటే, ప్రభుత్వం చేయాల్సింది చాలా ఉంది. టూరిజానికి పెద్దపీట వేయాలనుకుంటున్న ఏపీ, తెలంగాణ వంటి రాష్ట్రాలు ఈ 'బీచ్ ప్యారడైజ్' చేదు అనుభవాలను గమనంలో ఉంచుకోవాలి. మాదక ద్రవ్యాలకూ వేధింపులకూ తావులేని సురక్షితమైన, ఆహ్లాదకరమైన పర్యాటకానుభూతిని అందివ్వాలి. మరీ ముఖ్యంగా విదేశీ పర్యాటకుల భద్రతకు పూచీ వహించాలి. అప్పుడే ప్రగతికి ఊతంగా పర్యాటకం మూడు పువ్వులూ ఆరుకాయలుగా వర్ధిల్లగలదు!

# కనుమరుగవుతున్న సామాజిక శాస్త్రాలు.. డేంజర్‌లో ప్రజాస్వామ్యం




ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం ఎన్నికలు, ఓట్లు, ప్రభుత్వాల మార్పిడికే పరిమితం కాదు. పౌరులలో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సమాజంపై స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సజీవంగా నిలుస్తుంది. స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాత ృత్వం, న్యాయం, లౌకికవాదం, జాతీయ ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలు సమాజంలో బలపడాలంటే అవి చిన్ననాటినుంచే పౌరుల మనసుల్లో నాటుకుపోవాలి. ఇలాంటి విలువలను తీర్చిదిద్దే ప్రధాన సాధనం సామాజిక శాస్త్రాలు. అయితే నేటి పరిస్థితుల్లో ఈ సామాజిక శాస్త్రాలు విద్యా వ్యవస్థలో, సమాజంలో క్రమంగా పక్కకు నెట్టబడుతున్నాయి. ఇది భవిష్యత్ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హెచ్చరికగా భావించాలి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం.

### సామాజిక శాస్త్రాలకు రెండో స్థానం

మన దేశం ప్రజాస్వామ్యమని గర్వంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రజాస్వామ్యానికి అవసరమైన పౌర చైతన్యం రోజు రోజుకు తగ్గిపోతోంది. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు పెరిగి "నేను%--%నాది" అనే సంకుచిత భావన సమాజాన్ని కబళిస్తోంది. ఫలితంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు బలపడుతూ, సామాజిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. దీనివల్ల దేశాభివ ృద్ధే గుదిబండగా మారుతోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి సమాజాన్ని అర్థం చేసుకునే శాస్త్రాలైన చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, భూగోళ శాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలపై పెరిగిన నిర్లక్ష్యం. నేటి విద్యా వ్యవస్థలో వైద్య, ఇంజినీరింగ్, శాస్త్రసాంకేతిక, వాణిజ్య విద్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే సామాజిక శాస్త్రాలను రెండో స్థాయికి పరిమితం చేస్తున్నాం. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారు అవసరమే కానీ, సామాజిక అవగాహన లేని వ్యక్తులతో దేశాన్ని సరైన దిశలో నడిపించడం సాధ్యం కాదు.

### చరిత్ర తెలియని తరంతో ప్రమాదం

ఓటు హక్కు ఎందుకు విలువైనది ప్రజాప్రతినిధులను ఎన్నుకునేటప్పుడు ఏ అంశాలను పరిశీలించాలి ప్రభుత్వాలు చేసే విధానాలు మన జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయి పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత సామాజిక శాస్త్రాలదే. కానీ నేటి తరానికి ఈ అంశాలు సరిగా బోధించబడకపోవడం వల్లే ఓటు విలువ తగ్గిపోతుంది, ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో అపసవ్య ధోరణులు పెరుగుతున్నాయి. సామాజిక శాస్త్రాలను కేవలం పరీక్షల కోసమే చదివి ఉద్యోగాలు సాధిస్తే, వాటి అసలైన ఉద్దేశం నెరవేరినట్లుకాదు. చరిత్ర తెలియని తరానికి దేశ గతం అర్థం కాదు. ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేనివాళ్లకు అసమానతల అసలు కారణాలు తెలియవు. పౌరశాస్త్రం తెలియకపోతే రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, విధులు స్పష్టంగా అవగతం కావు. ఫలితంగా బాధ్యత లేని పౌర సమాజం తయారవుతుంది.

చైనాలో సోషల్ క్రెడిట్ స్కోర్

ఈ పరిస్థితుల్లో నైతిక ప్రవర్తన పెంపొందించే మార్గాలపై చర్చ అవసరం. ఈ సందరరేలో చైనాలో అమలులో ఉన్న సోషల్ క్రెడిట్ స్కోర్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. పౌరులు చేసే పనుల ఆధారంగా వారికి మంచి లేదా చెడు రేటింగ్ ఇస్తూ, మంచివారికి ప్రోత్సాహం, తప్పులు చేసిన వారికి పరిమితులు విధించే విధానం ఇది. సామాజిక సేవలు, రక్తదానం, ప్రక ృతి వైపరీత్యాల సమయంలో సహాయం, పేదలకు దోహదం, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం వంటివన్నీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుతాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, సామాజిక బాధ్యతారాహిత్యం, తప్పుడు ప్రచారాలు వంటి చర్యలు క్రెడిట్‌ను తగ్గిస్తాయి. ఈ విధానం అక్కడ ఆధునిక సాంకేతికత, క ృత్రిమ మేధ, నిఘా వ్యవస్థల సహాయంతో అమలవుతోంది. అయితే భారతదేశంలో ఇలాంటి విధానం అమలు చేయాలంటే వ్యక్తిగత స్వేఛలు, రాజ్యాంగ హక్కులు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

రాజకీయ నేతలకూ ప్రమాణాలు

అయినప్పటికీ నైతిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇచ్చే విధానాలపై కనీసం సమగ్ర చర్చ జరగడం అత్యావశ్యకం. మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ తరహా బాధ్యత ప్రమాణాలను రాజకీయ పార్టీలకు, నాయకులకు వర్తింపజేయడం. ఎన్నికల హామీలు, పాలనలో పారదర్శకత, అవినీతిపై చర్యలు, ప్రజలకు జవాబుదారీతనం వంటి అంశాలను మదింపు చేసే సోషల్ క్రెడిట్ స్కోర్ సామాజిక పరపతి విలువ (స్వతంత్ర వ్యవస్థ) పరిధిలోకి తీసుకువస్తే.. రాజకీయ అవినీతి గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి.

తక్షణ కర్తవ్యం..

సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మేధావులు, పౌర సమాజం కలిసి ఈ విషయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సామాజిక శాస్త్రాల పునరుజ్జీవనం లేకుండా ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. విలువలను అర్థం చేసుకుని జీవించే పౌరులే దేశాన్ని నిజమైన అర్థంలో అభివ ృద్ధి పథంలో నడిపించగలరు.

# ఎదురుగాలులు వీస్తున్నాయ్!

రాష్ట్రంలో వాతావరణం మారింది. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా డిసెంబరు నెలలో చలి వణికిస్తున్నది. అటవీ ప్రాంతాల్లోనే కాదు, నగరాల్లోనూ అదే పరిస్థితి. రాజకీయ వాతావరణమూ ఇదే తీరులో ఉంది. కాంగ్రెస్ పార్టీకైతే వెన్నులో వణుకు మొదలైంది. క్షేత్రస్థాయి ఫలితాలు ప్రతికూలంగా ఉండటమే అందుకు ప్రధాన కారణం. ఏ ఎన్నికలైనా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తాయి. పంచాయతీ ఎన్నికలైతే మరీనూ. ప్రభుత్వం ఏం చేసింది, ప్రజాప్రతినిధుల పనితీరు ఎలా ఉందన్నది అక్కడే తేటతెల్లమవుతుంది. లబ్ధిదారులుగా మారామా, లేదా కేవలం ఓటర్లుగానే మిగిలిపోయామా? అన్నది ప్రజలు విస్పష్టంగా చెప్పేస్తారు. ఒక్క పార్టీపైనే కాదు, ప్రజాప్రతినిధులపైనా వ్యతిరేకత ఉనట్టు పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. అధికారంలోకి వచ్చిన రెండేండ్లలోనే ఇంత మార్పా? కారణాలు అనూహ్యమైనవేమీ కావు. వేసిన మొదటి అడుగే తప్పుటడుగు కావడంతో హెచ్చరికలు వస్తునే ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వ పథకాలను అమలు చేయలేకపోవడమే ఆ తొలి తప్పటడుగు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పల్లెలే. మార్పు తీసుకొస్తామని హామీ ఇస్తే నమ్మి గ్రామీణులు కాంగ్రెస్‌కు ఓట్లు వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్తవి కూడా అమలు చేస్తారని బలంగా నమ్మారు. కానీ, వాస్తవంలో అంతా ఉల్టా పల్టా అయింది. దానికి ప్రతిఫలమే ఇది. నెరవేరిన ఉద్యమ ఆకాంక్షలకు నిదర్శనాలుగా బీఆర్ఎస్ పాలనలో పల్లెలు నిలిచాయి. ముఖ్యంగా సాగునీటి వసతితో పొలాలు పచ్చదనాన్ని పరచుకున్నాయి. సకాలంలో రైతుబంధు అంది పెట్టుబడులకు ఇబ్బందులు తొలగిపోయాయి. పండించిన పంటకు తగిన ధర లభించి రైతుల చేతిలో నాలుగు డబ్బులు ఉండేవి. అన్నింటికన్నా ముఖ్యంగా రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం



ఏమి చేసిందని అడిగితే.. 'ఇదీ' అని గట్టిగా చెప్పలేని స్థితి. రైతుబంధు పెంపు మాట లేదు. కౌలు రైతులకు, కూలీలకు ఇస్తామన్న రూ.12 వేల సాయం ఏమైందో తెలియదు. పత్తి, వరి పంటలకు మద్దతు ధరలు, మార్కెటింగ్‌లో తిప్పలు ఎక్కువయ్యాయి. మంచి చేసిన వారిని వద్దనుకున్నామా అన్న అంతర్మథనం జనంలో కనిపిస్తున్నది. అందుకే మళ్లీ 'మార్పు' అవకాశం ఎప్పుడు వస్తుందా అని పల్లె ప్రజలు ఎదురుచూశారు. స్థానిక ఎన్నికలు రాగానే ఓటు ద్వారా తమ మార్క్ మార్పు చూపించారు. సాధారణంగా ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. కానీ, ఈ సారి కాంగ్రెస్‌కు అలాంటి వాతావరణం ఏర్పడలేదు. ప్రభుత్వానికి ఇంకా మూడేండ్ల కాలపరిమితి ఉన్నా సర్కారు నుంచి ఎలాంటి ప్రయోజనం ఉండదని భావించి ఒక్కొక్క గ్రామం, తండా దూరం జరుగుతున్నవి. ప్రభుత్వం ఉన్నా, లేకున్నా ఒక్కటే అన్న అభిప్రాయం క్రమేణా బలపడుతున్నది. ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ మొదలుకొని గిరిజన మంత్రి సీతక్క ఇలాకాలోని ఆదివాసీ గూడేల వరకు ఒక్కటే ఫలితం. చాలా చోట్ల బీఆర్ఎస్ ఆధిక్యం సాధించగా, మరికొన్ని చోట్ల నువ్వా నేనా అన్నట్టుగా ఫలితాలు వచ్చాయి. పార్టీ పటిష'ంగా లేకున్నా, నాయకుల బలంతో అభ్యర్థులు గెలిచిన సంఘటనలు లెక్కలేనన్ని. కానీ, ఇప్పుడు ఆ వాతావరణం కనిపించలేదు. మంత్రులు, ఎమ్మెల్యేల సొంత గ్రామాల్లోనే కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా నాయకులు ఈ విధంగా నష్టపోయారా? లేదా నాయకుల వల్లనే అధికార పార్టీకి నష్టం జరిగిందా? అన్నదానికి సమాధానం చెప్పలేం. కారణమెవరు? కారకులెవరు? అని తేల్చిచెప్పలేం. హామీలు అమలు చేయలేని ప్రభుత్వం, సమస్యలు పరిష్కరించలేని నాయకుల కారణంగా కాంగ్రెస్‌కు ప్రజానీకం క్రమేణా దూరమవుతున్నారన్నది వాస్తవం. రెండేండ్లలో కాంగ్రెస్ ఏమి సాధించిందంటే.. జవాబు ఇవ్వలేని సంకటస్థితి కార్యకర్తలది. ఏమని చెప్పి ప్రచారం చేస్తారు? ప్రజల్ని ఎలా ఒప్పిస్తారు? ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీలు గ్రామీణులకు ఏం మేలు చేస్తాయి? సదస్సులు, ఇంకేవో పెద్ద మాటలు చెప్తే ప్రజల దైనందిన జీవిత సమస్యలు తీరుతయా? పోనీ పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చారా? అంటే అదీ లేదు. మరి ఏమి చూసి ఓట్లేస్తారు?

## పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు...




నాగర్‌కర్నూల్**ఆకాంక్ష డిసెంబర్ 19:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. గత నాలుగు రోజులుగా ప్రతిరోజూ శాస్త్రోక్తంగా గోదాదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు. ధనుర్మాస సందర్భంగా ఆలయంలో తిరుప్పావై సేవాకాలం, పాశుర పఠనం, మహా మంగళహారతి, వివిధ నక్షత్ర హారతులు, కుంకుమార్చన, పుష్పార్చన వంటి కార్యక్రమాలను వేదమూర్తులైన బ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంతో పాటు ధనుర్మాస వ్రత పుణ్యఫలాలను పొందుతున్నారని ఆయన అన్నారు. ఈనెల 30న ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం, వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జనవరి 11న కుడార్రై ప్రసాద ఉత్సవం, జనవరి 13న మంగళవారం గోదాదేవి కళ్యాణోత్సవం, జనవరి 14న ధనుర్మాస పూజల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ధనుర్మాస వ్రతం అత్యంత పుణ్యఫలదాయకమైందని, ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు తప్పనిసరిగా పాల్గొని గోదాదేవి అమ్మవారి క ృప పొందాలని అర్చకులు కోరారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అమ్మవారి కుంకుమ, పుష్పాలు, తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం ప్రత్యేకంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సాయి కీర్తన భక్తులు, మహిళలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ధనుర్మాస వ్రత అవకాశాన్ని ప్రాంత భక్తులు పెద్ద సంఖ్యలో వినియోగించుకోవాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9441740951 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## అయ్యప్ప మహాపడిపూజలో అదుతే దృశ్యం...

నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన మహాపడిపూజ సందర్భంగా భక్తులను విస్మయానికి గురిచేసే అదుతే ద ృశ్యం ఆవిష్కృతమైంది. ఈనెల 17న శ్రీ చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పంచామ ృత అభిషేకం అనంతరం అలంకరణకు వినియోగించే తిరు ఆభరణాలను ఆలయంలోకి తీసుకొస్తుండగా, ఆలయ గోపురం పైభాగంలో ఓ పక్షి ఆలయం చుట్టూ వలయంగా తిరుగుతూ కనిపించింది. ఈ ద ృశ్యం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా జరిగే సంప్రదాయాలను గుర్తు చేస్తుందని భక్తులు భావించారు. శబరిమలలో మకర జ్యోతి దర్శనానికి ముందు పందలం రాజ్యం నుంచి శబరిమల సన్నిధానానికి అయ్యప్ప స్వామి వారి తిరు ఆభరణాలను పందల వంశస్థులు తీసుకొచ్చే సమయంలో గరుడ పక్షి రక్షణగా కనిపిస్తుందనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అదే విధంగా నాగర్ కర్నూల్ అయ్యప్ప దేవాలయంలో కూడా ఆభరణాలు తీసుకొస్తున్న వేళ గోపురం చుట్టూ పక్షి తిరుగుతూ దర్శనమివ్వడం దైవ సంకేతమని అయ్యప్ప భక్తులు భావిస్తున్నారు. ఆలయ గోపురం చుట్టూ పక్షి విహరించిన ఈ సన్నివేశాన్ని అక్కడున్న పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ద ృశ్యం మహాపడిపూజకు మరింత ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకొచ్చిందని, స్వామివారి క ృపకు నిదర్శనంగా భావిస్తూ భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అయ్యప్ప భక్తుల్లో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ టోర్నీకి జట్టు ఎంపిక...



నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన జట్టు ఎంపిక ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా జట్టు ఎంపికను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డుపై ఉన్న క్రికెట్ మైదానంలో నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయగా, ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే లీగ్ మ్యాచ్‌లలో పాల్గొంటారని తెలిపారు. నాలుగు లీగ్ మ్యాచ్‌ల చొప్పున నిర్వహించే ఈ పోటీల ద్వారా ఉమ్మడి జిల్లా జట్టును ఖరారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీల కోసం మొత్తం 16 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా కారులుగా ఏం. రామ్ చరణ్, ఎన్. గగన్, జే. జస్వంత్, వివేక్, అర్షద్ అహ్మద్, ఎన్. సాత్విక్ రెడ్డి, ఎం. క్యాతేశ్వర్, పి. సుబ్రత్ కౌశిక్, ఆర్. చరణ్, మహమ్మద్ ముజ్తబా, పి. అభిరామ్, అంజి, ఎన్. జస్వంత్, మహమ్మద్ షాహిద్ ఆఫ్రిది, బి. సంజయ్, శామ్యూల్ జోసెఫ్‌లు ఎంపికయ్యారని రాజశేఖర్ తెలిపారు. ఈ సెలక్షన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించగా, మహమ్మద్ మన్నాన్, సతీష్ తదితరులు పాల్గొని క్రీడా కారులకు మార్గనిర్దేశం చేశారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాబోయే లీగ్ మ్యాచ్‌ల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టులో చోటు దక్కించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ సేవలు..

### అత్యవసర బెడ్ల సంఖ్య పెంపుకు చర్యలు...



నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ సేవలను విస్తరించడంతో పాటు అత్యవసర విభాగంలో బెడ్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ విభాగాధిపతులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ల్యాబ్ సౌకర్యాలు, సేవల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుత జనాభా అవసరాలకు అనుగుణంగా ల్యాబ్ సేవలను మరింత ఆధునీకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఉన్న ల్యాబ్ సదుపాయాలను ఒకే చోటకు తీసుకువచ్చి, ఆధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేయాలని నిర?యించినట్లు డాక్టర్ శేఖర్ తెలిపారు. దీని వల్ల పరీక్షల నిర్వహణ వేగవంతం అవడంతో పాటు రోగులకు త్వరితగతిన నివేదికలు అందే అవకాశం ఉంటుందని చెప్పారు. అదే విధంగా అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఐసీయూ బెడ్ల సంఖ్యను పెంచడంతో పాటు వాటిని ఆధునికీకరించాలనే అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నింటిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, త్వరలోనే స్థానిక ప్రజాప్రతినిధులు, గౌరవ శాసన సభ్యులు, గౌరవ జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఫైహేదా, డాక్టర్ శిరీష, డాక్టర్ గణేశ్, డాక్టర్ శ్రీకాంత్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్‌తో పాటు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దుమ్ము రేగుతోంది.. దుమ్ము తీస్తోంది!..

### వేములవాడలో నరకప్రాయంగా ప్రయాణం..రోడ్డు తవ్వి వదిలేశారు..

### అధికారుల నిర్లక్ష్యం..వ్యాపారుల విలవిల..

### పట్టించుకునే వారే లేరా? ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు, ప్రజలు...

వేములవాడ.**ఆకాంక్ష డిసెంబర్ 19:** కనిపించని శత్రువులా దుమ్ము ప్రజలపై దాడి చేస్తోంది. శ్వాస తీసుకోవడమే కష్టంగా మారింది. వేములవాడ పట్టణంలో నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి ఇప్పుడు ప్రజలకు నరకప్రాయంగా మారింది. కోరుట్ల రోడ్డు నుంచి చెక్కపల్లి రోడ్డు వరకు సుమారు 600 మీటర్ల మేర చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచి పోవడంతో ప్రజల సహనం నశిస్తోంది. గత నవంబర్ నెలలో అట్టహాసంగా ప్రారంభించిన రోడ్డు పనులు ఆదిలోనే హంసపాదులా మారాయి. రోడ్డుకు ఇరువైపులా మట్టిని తొలగించిన గుత్తేదారు, ఆ తర్వాత పనులను పూర్తిగా




వదిలేయడంతో రహదారి అంతా మట్టిగుట్టలతో నిండిపోయింది. మట్టి




తొలగింపు సమయంలో మిషన్ భగీరథ పైపులైన్లు ధ్వంసం కావడంతో స్థానికులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పైపులైన్లకు మరమ్మతులు చేయించినప్పటికీ, అసలు రోడ్డు పనులు మాత్రం అడుగు ముందుకు పడలేదు. ప్రధాన రహదారి కావడంతో రోజంతా వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. మట్టి అలాగే వదిలేయడంతో వాహనాలు వెళ్లిన ప్రతిసారి విపరీతంగా దుమ్ము రేగుతోంది. దుకాణాల్లోని సరుకులన్నీ దుమ్ముతో కప్పబడిపోతున్నాయి. దీంతో వ్యాపారాలు సాగక వ్యాపారులు ఆర్థిక నష్టాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనదారులకు కళ్లలో దుమ్ము పడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం దుమ్ము పీల్చడం వల్ల చిన్నారులు, వ ృద్ధులు, మహిళలు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. నవంబర్‌లో ప్రారంభమైన పనులు డిసెంబర్ సగం దాటినా పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని పట్టణవాసులు విమర్శిస్తున్నారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి నిత్యం భక్తులు భారీ సంఖ్యలో వస్తుంటారు. అలాంటి పట్టణంలో ప్రధాన రహదారిని ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం తగదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, దుమ్ము బాధల నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని ప్రయాణికులు, స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## డాక్టర్ నిర్లక్ష్యంతో గరస్థ్ శిశువు మృతి..

### లైసెన్స్ రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు...

### శ్రీలత నర్సింగ్ హోమ్ సీజ్ చేయాలి..

### బాధిత కుటుంబానికి ?25 లక్షల పరిహారం డిమాండ్...

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి...

మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 19:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఉన్న శ్రీలత నర్సింగ్ హోమ్‌లో జరిగిన వైద్య నిర్లక్ష్య ఘటన తీవ్ర కలకలం రేపింది. సరైన సమయంలో చికిత్స అందించక పోవడంతో గరస్థ్ శిశు వు మ ృతిచెందిన ఘటనకు కారణమైన డాక్టర్ ఎం. శ్రీలత లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని సంబంధిత నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎం అండ్ హెచ్ఓ) అనితకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. న్యాయవాదిగా ఉన్న కొయ్యల ఏమాజితో పాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దుర్గం ఎల్లయ్య కూడా ఫిర్యాదులో భాగస్వాములయ్యారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఓ నిండు ప్రాణం పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన కుమ్మరి పద్మ, వసంతరావు దంపతులు డెలివరీ కోసం ఈ నెల 15వ తేదీన శ్రీలత నర్సింగ్ హోమ్‌కు వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆసుపత్రిలో పద్మను అడ్మిట్ చేసినట్లు తెలిపారు. అయితే ఆ తరువాత సరైన పర్యవేక్షణ లేకుండా గంటల తరబడి ఆమెను వెయిట్ చేయించారని ఆరోపించారు. మధ్యాహ్నం 3:46 గంటలకు ఒక్కసారి మాత్రమే చెకప్ చేసి ఆపరేషన్ చేస్తామని చెప్పిన డాక్టర్ రాత్రి తొమ్మిది గంటల వరకు తిరిగి చూడకపోవడం ఘోర నిర్లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్ వచ్చి గరరేలో ఉన్న బిడ్డకు పల్స్ అందడం లేదని, తల్లి ప్రాణం హై రిస్క్‌లో ఉందని చెప్పి మొదట ఆపరేషన్ చేయకుండా ఆపేశారని ఫిర్యాదులో వివరించారు. అనంతరం ఆలస్యంగా ఆపరేషన్ చేయడంతో అప్పటికే






బిడ్డ మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సరైన సమయంలో శస్త్రచికిత్స నిర్వహించి ఉంటే బిడ్డ ప్రాణాలు కాపాడేవని, డాక్టర్ నిర్లక్ష్యమే ఈ దురెటనకు కారణమని కొయ్యల ఏమాజి ఆరోపించారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని, డాక్టర్ ఎం. శ్రీలత వైద్య లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు శ్రీలత నర్సింగ్ హోమ్‌కు ఉన్న అనుమతులను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల పేరుతో కొనసాగుతున్న డాక్టర్ల మాఫియాను అరికట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని, కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఏమాజి తెలిపారు. న్యాయం జరగకపోతే బాధిత కుటుంబ సభ్యుల తరపున జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు నమోదు చేస్తామని కూడా స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో కొయ్యల ఏమాజి, దుర్గం ఎల్లయ్య, దుర్గం రాజేశ్వర్, బాధితుడు వసంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనతో బెల్లంపల్లి ప్రాంతంలో ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..



మెదక్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** మెదక్ జిల్లా హవేలీ ఘనాపూర్ మండలం జక్కన్నపేట్ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన చామంతుల సత్యనారాయణ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మైనంపల్లి హనుమంత్ రావు నివాసంలో ఆయన సమక్షంలో సత్యనారాయణకు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలోకి అధికారికంగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజాహిత కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు సత్యనారాయణ వెల్లడించారు. గ్రామాభివ ృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన వేదికగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ చేరికతో హవేలీ ఘనాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## గుడుంబాను అరికట్టాలి... కుటుంబాలను కాపాడాలి

### ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం...

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్...



మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 19:** మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం భుయ్యారం గ్రామంలో విచ్చలవిడిగా అక్రమంగా తయారవుతున్న గుడుంబాను తక్షణమే అరికట్టి, ప్రజల ప్రాణాలు కాపాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. గుడుంబా తయారీ, విక్రయాల కారణంగా గ్రామంలో ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భుయ్యారం గ్రామ గుడుంబా నిషేధ కమిటీ అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో కలిసి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దుర్గం ఎల్లయ్యతో కలిసి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ, గుడుంబా కారణంగా గ్రామంలో అనేక మంది మ ృత్యువాత పడడమే కాకుండా, పలువురు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. గుడుంబా తాగుడి వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా పూర్తిగా నాశనం అవుతున్నాయని, మహిళలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గుడుంబా తయారీ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్, అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కొయ్యల ఏమాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడుంబా నిషేధ కమిటీ అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్యతో పాటు ఈశ్వరి, రాజేశ్వరి, బుచక్క, లక్ష్మి, రామక్క, సత్తక్క, ప్రమీల తదితర మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలి...

### శ్రీఆంజనేయ స్వామిని దర్శించుకున్న పాలెం గ్రామ సర్పంచ్ బోనాసి రామక ృష?..



బిజినేపల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 19:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలో ఇటీవల జరిగిన రెండో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన పాలెం గ్రామ సర్పంచ్ బోనాసి రామక ృష? శుక్రవారం ఊరుకొండ పేటలోని శ్రీఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం దేవుని ఆశీస్సులు పొందేందుకు ఆలయానికి చేరుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజినేపల్లి మాజీ ఎంపీపీ పుష్పాల శ్రీనివాస్ గౌడ్‌తో పాటు సుదర్శన్ రెడ్డి, సొప్పరి బాలస్వామి, కాశిరెడ్డి చంద్రారెడ్డి, గోవిందు సత్యాన్న, జమ్ముల కృష?, మాజీ వార్డు నెంబర్ ఐల రవీందర్ రెడ్డి, నాగరాజుగౌడ్, గోవింద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోనాసి రామక ృష? మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో సమ ృద్ధిగా ఉండాలని, సుఖ సంతోషాలతో పాటు పరస్పర స్నేహభావం, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షిస్తూ స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. పాలెం గ్రామ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాలన సాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## రైతన్న వ్యవసాయ క్షేత్రంలో రవేఫ్

### విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయ అనుభవం...




బిజినేపల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 19:** గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు క్షేత్రాల్లో ప్రత్యక్ష అనుభవం పొందనున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో నాలుగు నెలల పాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో 89 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని క ృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పి. శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యార్థులను 12 బ ృందాలుగా విభజించి రైతు క్షేత్రాల్లో, రైతు కుటుంబాలతో మమేకమై పంటల సాగు విధానాలు, చీడపీడల నియంత్రణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కళాశాలలో నేర్చుకున్న సిద్ధాంతపరమైన జ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ రైతులతో



పంచుకోవడంతో పాటు, రైతుల అనుభవాల నుంచి విలువైన పాఠాలు నేర్చుకునేలా ఈ కార్యక్రమం రూపకల్పన చేసినట్లు వివరించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు తమకు కేటాయించిన రాంరెడ్డిపల్లి, మంగనూరు, యత్మాతపూర్, చేగుంట, ఖానాపూర్ తదితర గ్రామాలకు వెళ్లి రైతు క్షేత్రాల్లో నివసిస్తూ వ్యవసాయ పనుల్లో ప్రత్యక్షంగా పాల్గొంటారని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల్లో గ్రామీణ వ్యవసాయంపై అవగాహన పెరగడంతో పాటు రైతులకు శాస్త్రీయ సూచనలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అనంతరం స్వఛతే పక్వాడా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, పాత రికార్డు ఫైళ్ల తొలగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. పి. ప్రశాంతి, బీఎస్సీ అగ్రికల్చర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. రమ్య, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పి. శ్రీదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలిచిన వారందరినీ తమవారిగా చెప్పుకునే స్థాయికి దిగజారిన సీఎం రేవంత్ రెడ్డి...

## ఓదెలలో యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన...





ఓదెల. **ఆకాంక్ష డిసెంబర్ 19 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని వివిధ ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా బుకింగ్ మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల చేత ప్రత్యక్షంగా యూరియా బస్తాల బుకింగ్ చేయించి యాప్ పని విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు.మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఈ ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు ఇకపై ఎరువుల దుకాణాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే సులభంగా యూరియా బస్తాలను బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ ద్వారా లభిస్తుందన్నారు.రైతుల భూవిస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాల ఆధారంగా యూరియా బస్తాల కేటాయింపు జరుగుతుందని ఆయన వివరించారు. చిన్న రైతులకు ఒకే దఫాలో యూరియా అందజేస్తామని, పెద్ద రైతులకు అవసరాన్ని బట్టి రెండు లేదా మూడు దఫాల్లో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విధానం ద్వారా యూరియా దుర్వినియోగాన్ని నివారించడంతో పాటు ప్రతి రైతుకు న్యాయమైన రీతిలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు యాప్ వినియోగం సులభంగా ఉందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో యూరియా కోసం ఎదురు చూడాల్సిన అవసరం తగ్గుతుందని, సమయానికి ఎరువులు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరింత సమాచారం లేదా యాప్ వినియోగంలో సందేహాలుంటే రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ శాఖ సూచించింది.

## సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి...

ఓదెల. **ఆకాంక్ష డిసెంబర్ 19 :** ఓదెల మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసి గెలిచినవారు, ఓడిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల పూర్తి వివరాలను నిర్దిష్ట గడువులోగా సమర్పించాల్సిందిగా ఓదెల మండల ఎంపిడివో స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, హైదరాబాద్ గారి నోటిఫికేషన్‌ను అనుసరించి ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చు చేసిన మొత్తం వివరాలను బిల్లులు, వౌచర్ల జిరాక్స్ ప్రతులతో సహా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను 17-12-2025 తేదీ నుంచి ప్రారంభించి, 45 రోజుల లోపు పూర్తి చేయాలని సూచించారు. ఖర్చుల వివరాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఓదెలలో తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. ఎన్నికల ఖర్చుల వివరాల సమర్పణలో నిర్లక్ష్యం వహించిన అభ్యర్థులపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. కావున సంబంధిత సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత కాలపరిమితిలోనే తమ ఖర్చుల వివరాలను సమర్పించాలని ఎంపిడివో కోరారు.

## డా. వకుళాభరణంను అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...



న్యూఢిల్లీ.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన జిఎస్టి సంస్కరణల నేపథ్యంలో, సామాజిక న్యాయ దృష్టికోణంతో గ్రంథాన్ని రచించి ఇటీవల న్యూఢిల్లీలో ఆవిష్కరించిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు.శుక్రవారం నాడు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్, రైసినా రోడ్‌లో గల అధికారిక నివాసంలో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సంస్కరణలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దార్శనిక దృష్టికి నిదర్శనం అని అన్నారు. అభివృద్ధి మరియు సామాజిక న్యాయ దృష్టితో డా. వకుళాభరణం రచించిన ఈ గ్రంథం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ పుస్తకం అనేక కోణాల్లో సంస్కరణల ఆకాంక్షను నిబద్ధతతో చర్చించిందని మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు కేవలం పన్ను తగ్గింపులకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో ఎంతగా ఉపయుక్తమో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు లోతైన అధ్యయనంతో స్పష్టంగా విశ్లేషించి రచించారని మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారని డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు వివరించారు. అలాగే, ఇలాంటి రచనలు మరింతగా రావాల్సిన అవసరం ఎంతో ఉందని మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నట్లు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తెలిపారు.ఈ గ్రంథాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించడం సముచితమని కూడా మంత్రి బండి సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారని డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు వెల్లడించారు.

## విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి డా. ఎల్. కృష్ణ




బిజినేపల్లి. **ఆకాంక్ష డిసెంబర్ 19 :** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ సమానంగా శ్రమిస్తే సమగ్ర వ్యక్తిత్వంతో పాటు జీవితంలో ఉన్నత విజయాలను సాధించగలరని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్. కృష్ణ అన్నారు. శుక్రవారం పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతరాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల క్రీడా, సాంస్కృతిక సాహిత్య పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పాలెం,నారాయణపేట్ ప్రాంతాల నుంచి పాల్గొన్న విద్యార్థులు వివిధ క్రీడా విభాగాలు, సాహిత్య పోటీల్లో ప్రతిభను చాటారని తెలిపారు. పాలెం కళాశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, స్టోరీ రైటింగ్‌లలో ప్రథమ బహుమతులు సాధించగా, వాలీబాల్, టేబుల్ టెన్నిస్‌లలో ద్వితీయ బహుమతులు, లాంగ్ జంప్, షాట్‌పుట్, స్కిప్పింగ్‌లలో తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. నారాయణపేట్ కళాశాల విద్యార్థులు లాంగ్ జంప్‌లో ప్రథమ బహుమతి, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, జావలిన్ త్రో, కర్టసీంగ్‌లలో ద్వితీయ బహుమతులు, ఎస్సే రైటింగ్, సోలో డాన్స్ (ఫోక్), గ్రూప్ డాన్స్ (ఫోక్) విభాగాల్లో తృతీయ బహుమతులు సాధించారు.ఈ క్రీడా పోటీలు సంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించినట్లు డా. కృష్ణ వివరించారు.బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు వారిని ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. ఎల్. కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డా. కె. చరణ్ తేజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె.డి. సరిత, ఫిజికల్ డైరెక్టర్ బాల్‌రాజ్ యాదవ్, టీచింగ్ అసిస్టెంట్స్ జి. పార్వతి, ఏ. సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ఉచిత వైద్య శిబిరం...



బిజినేపల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలు శుక్రవారం మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్ మెడికల్ దంత వైద్యశాలల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఎస్వీఎస్ మెడికల్ కాలేజీకి, దంత వైద్యశాలకు సంబంధించిన వివిధ విభాగాలకు చెందినటువంటి దాదాపు పాతికమంది వైద్యుల బృందం నవోదయ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది సిబ్బంది కుటుంబ సభ్యులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్ టెస్టులు, డెర్మటాలజీ ,గైనకాలజీ, నేత్ర పరీక్షలు,ఇసిజి, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే ఇందులో భాగంగా నిర్వహించినటువంటి రక్తదాన శిబిరంలో పలువురు నవోదయ సిబ్బంది రక్తాన్ని దానం చేశారు . ఈ కార్యక్రమంలో వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, ఎస్వీఎస్ ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ కాలేజీ దంత వైద్యశాలల వైద్యులు పాల్గొన్నారు.ం

---

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల

పాలనలో ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదు...

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు...

నిర్మల్ జిల్లా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు,

వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



నిర్మల్.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** నిర్మల్ జిల్లా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున ఘన విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ ముథోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 181 గ్రామపంచాయతీలు ఉంటే, అందులో 103 గ్రామ పంచాయతీల్లో బిజెపి అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారు. అదే విధంగా నిర్మల్ జిల్లాలో 128 గ్రామపంచాయతీలు ఉంటే, దాదాపు 80కి పైగా గ్రామ పంచాయతీల్లో బిజెపి సర్పంచులు విజయం సాధించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కూడా 32 మంది బిజెపి సర్పంచులు గెలిచారు.పక్కనే ఉన్న నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ వంటి జిల్లాల్లో కూడా బిజెపి అభ్యర్థులు సర్పంచులుగా మంచి విజయాలు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1000 నుంచి 1200 మంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారినీ కాంగ్రెస్ గెలుపుగా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టించడమే అని అన్నారు. గెలిచిన వారందరినీ తమ వారిగా చెప్పుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదు. ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. అందుకే రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా బుద్ధి చెబుతారు.తెలంగాణ వ్యాప్తంగా బిజెపి తరపున సుమారు వెయ్యికి పైగా సర్పంచులు, 1200 మందికి పైగా ఉపసర్పంచులు, 10 వేల మందికి పైగా వార్డు సభ్యులు విజయం సాధించారు. గతంలో భారతీయ జనతా పార్టీకి కేవలం 163 మంది మాత్రమే సర్పంచులు ఉండగా, ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో వెయ్యికి పైగా సర్పంచులుగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా, ప్రధాని నరేంద్ర మోదీ గారి సుపరిపాలనకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు. ప్రధాని నరేంద్ర మోదీ పేదల కోసం గ్రామీణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. వీధిదీపాలు, స్మశాన వాటికలు, రైతు వేదికలు,పేదలకు ఉచిత బియ్యం, పక్కా ఇళ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి రుణాలు, ఉపాధి హామీ నిధులు, 14వ, 15వ ఆర్థిక సంఘాల నిధులను గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నేరుగా అందించడం.. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది.ఇంటింటికి తాగునీరు, పక్కా రోడ్లు, గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పీఎం-కిసాన్ సమ్మాన్ కింద ప్రతి రైతుకూ ఏటా రూ.6000- ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వమే. ప్రస్తుతం తెలంగాణలో వేలకోట్లతో విలువైన రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. గతంలో ఫైనాన్స్ కమిషన్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరుతున్నాను. లేకపోతే కాంగ్రెస్ పార్టీ కూడా నిధులను దారి మళ్లించే ప్రమాదం ఉంది. నిజామాబాద్-ఆదిలాబాద్ రైల్వే లైన్, నిర్మల్ రైల్వే స్టేషన్ వంటి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమయ్యాయి. ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, కేటీఆర్, రేవంత్ రెడ్డిలను కలిశారు. వారిద్దరి మధ్య ఒప్పందం కుదర్చడానికే ఈ భేటీ జరిగింది.వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) - పై కాంగ్రెస్ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోంది. మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం లేదు. ఇది పదే పదే చెబుతున్నా కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందన్నారు. నేటి గ్రామీణ అవసరాలకు అనుగుణంగా మరింత పటిష్టంగా, విస్తృతంగా అమలు చేయడానికే వికసిత్ భారత్%-%2047 లక్ష్యానికి అనుగుణంగా తీసుకొచ్చింది. ఇది ఉపాధిని మరింత పెంచడం. గతంలో 100 రోజుల ఉపాధి హామీ ఉంటే, ఇప్పుడు 125 రోజుల ఉపాధి హామీ కల్పించడం జరుగుతోంది. కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనలో ఉపాధి హామీకి సుమారు రూ.1.08 లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 11 ఏళ్లలోనే సుమారు రూ.8 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు జరిగాయి. మహాత్మా గాంధీని బిజెపి ఎల్లప్పుడూ గౌరవిస్తుంది. గాంధీజీ పేరును కుటుంబ రాజకీయాలకు వాడుకున్నది సోనియా, రాహుల్ కుటుంబం, కాంగ్రెస్ పార్టీయే. పథకంలో "రామ్" అనే పదం ఉందనే కారణంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి కార్యాలయాలపై దాడులు చేస్తే కాంగ్రెస్ ఎదుర్కోలేని ప్రతిస్పందన తప్పదని హెచ్చరిస్తున్నాం. రాజకీయాల్లో హింస ప్రజాస్వామ్యం కాదు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రోద్భలంతో అధికార దుర్వినియోగం, పోలీసుల ఒత్తిడి, బెదిరింపులు జరిగాయి.రైతుబంధు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం, ఫసల్ బీమా యోజనను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. కానీ మోదీ ప్రభుత్వం పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు నేరుగా మద్దతు ఇస్తోంది.గత 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని దోచుకునే రాజకీయాలే చేశాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో దోచుకున్న సొమ్మును ఎలా పంచుకోవాలో చూస్తుంటే, మరొకరు అదే దోపిడి సొమ్మును ఎలా పంచుకోవాలో చూస్తున్నారు.తెలంగాణ నిజంగా బంగారు తెలంగాణ కావాలంటే, అభివృద్ధి మార్గంలో ముందుకెళ్లాలంటే బిజెపి మాత్రమే ప్రత్యామ్నాయం. రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నానని అన్నారు.

# తక్షణమే అఖిలపక్షంతో సీఎం రాష్ట్రపతితో భేటీ కావాలి...

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలకు

వెళ్తామంటే కాంగ్రెస్ కు మూడినట్టే...

రాజకీయ చైతన్యంతోనే సర్పంచ్ ఎన్నికల్లో బీసీల ప్రభంజనం...

త్వరలోనే తెలంగాణ లో బీసీ ల రథయాత్ర చేపడుతం..

బీసీ జేఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి...




హైదరాబాద్. **ఆకాంక్ష డిసెంబర్ 19 :** బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తెలంగాణ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల పక్షంతో తక్షణమే కలిసి రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతి నీ కోరాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బీసీ జేఏసీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 21 రోజులు శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరిగిన 21 రోజులలో 21 నిమిషాలు కూడా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై చర్చించ లేదని, బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో చర్చించాలని పట్టు పట్టాల్సిన రాహుల్ గాంధీ మౌనం వహించాడని, బీసీల ఆకాంక్షలను గౌరవించి బీసీ బిల్లును ఆమోదించాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ టూర్ లతో కాలం వెళ్లదీశాడని ఆయన ఆరోపించారు.పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంలో మూడు రోజులు ఢిల్లీలోనే సీఎం రేవంత్ రెడ్డి ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్ కేంద్రం పైన ఒత్తిడి పెంచడానికి అఖిలపక్షంతో ప్రధానినీ కలిసే ప్రయత్నం చేయలేదని, చివరికి కాంగ్రెస్ అధిష్టాన పెద్దలను ఒప్పించి పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు వచ్చేలా కనీసం ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. సర్పంచ్ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లను 17% కి తగ్గించి అన్యాయం చేయాలనీ ప్రయత్నించినప్పటికీ ఈ ఎన్నికలలో బీసీలు తమ రాజకీయ చైతన్యంతో రిజర్వేషన్ తో సహా జనరల్ స్థానాలలో కూడా బరిలో ఉండి 51% గెలిచారని, సర్పంచ్ ఎన్నికలు పార్టీల గురుతుల మీద జరిగినవి కావని, బీసీ వాదంతోనే ఈ ఎన్నికలు జరిగాయని, జూబ్లీహిల్స్ ఎన్నికలలో మొదలైన బీసీ వాదం సర్పంచ్ ఎన్నికల వరకు రాజకీయ ప్రభంజనం సృష్టించిందని ఆయన తెలిపారు. బీసీ వాదం ఎక్కడ బలపడిందని చెపితే రేపటి భవిష్యత్తులో బీసీల కు రాజకీయ అధికారం లభిస్తుందని కుట్రతో సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్, బిజెపి రామచంద్ర రావులు తమ గెలుపు అంటే తమ గెలుపు అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని, సర్పంచ్ ఎన్నికల్లో ముమ్మాటికి ఇది బీసీల గెలుపుని ఆయన వ్యాఖ్యానించారు. నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తక్షణమే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాడని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆయన అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలకు వెళతామంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక మూడినట్లేనని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఈ నిరంజన్, జేఏసీ నేతలు కౌల జగన్నాథం, జాజుల లింగం గౌడ్, తారకేశ్వరీ, ఉదయ్ నేత, గజ్జల సత్య%శీ% గౌడ్, శివమ్మ, ఇంద్రం రజక, హరి తిలక్ సింగ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా మడత వెంకట్ నియామకం...




హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** బీసీ ఉద్యమాలలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన మడత వెంకట్ గౌడ్ ను బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ ఇన్చార్జిగా నియమిస్తూ బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు మేరకు నియామక పత్రాన్ని శ్రీనివాస్ గౌడ్ వెంకట్ గౌడ్ కు అందజేశారు, ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లపై జరుగుతున్న ఉద్యమానికి ఖమ్మం జిల్లా ఊతమిచ్చేలా బీసీ జేఏసీ నిర్మాణాన్ని చేపడతానని మడత వెంకట్ గౌడ్ వెల్లడించారు నాకు జేఏసీ కన్వీనర్ గా పదవి బాధ్యతలు అప్పగించిన చైర్మన్ జజుల శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణ లకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఈ నిరంజన్, జేఏసీ నేతలు కౌల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా పెద్దంపేట రైల్వే స్టేషన్ వద్ద విషాదం...

### ట్రైన్ ఢీకొని ఆడెపు వెంకటేష్ మృతి..



పెద్దపల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఆడెపు వెంకటేష్ రైల్వే ప్రమాదంలో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. తన వ్యక్తిగత పనుల నిమిత్తం మంచిర్యాలకు వెళ్లిన వెంకటేష్, తిరిగి స్వగ్రామమైన పెద్దంపేటకు వచ్చేందుకు రైల్లో ప్రయాణించాడు. పెద్దంపేట రైల్వే స్టేషన్‌లో దిగే సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో రైలు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. వెంకటేష్‌కు భార్య విమల ఉండగా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.కుటుంబానికి ఆధారంగా ఉన్న వెంకటేష్ అనూహ్యంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్రంగా విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. పెద్దంపేట రైల్వే స్టేషన్ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని,ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.

## మంథనిలో కళార్చన కార్యక్రమం విజయవంతం...




మంథని.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో శుక్రవారం "కళార్చన" నెలవారి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కళా ప్రతిభను వేదికపై ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రధానోపాధ్యాయురాలు శారద హాజరై దీపారాధనతో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కర్ణాటక సంగీతం, వీణ, మృదంగం, పెరిని నృత్యం, కూచిపూడి నృత్యంలో ప్రదర్శనలు ఇచ్చారు.కర్ణాటక సంగీతం వీణ జి. శివకుమార్, మృదంగం జె. రాజేశం, పెరిని నృత్యం బి. కుమారస్వామి, కూచిపూడి ఎం. శ్రీవాణి గురువులుగా పాల్గొన్నారు. విద్యార్థులలో మొదటగా ప్రథమ సంవత్సరం ఎం. ఫణీశ్వర్, ద్వితీయ సంవత్సరం ఈ. సామ్యోగిత, ప్రథమ సంవత్సరం డి. స్వాతి కర్ణాటక గానం ప్రదర్శించారు. అలాగే ఎ. కృష్ణసాయి, ఆర్. దక్షిత్ మృదంగం లయ విన్యాసం ప్రదర్శించారు. అలాగే విద్యార్థులు ఎ. సుమేధ, ఆర్. స్వీకృతి పేరిణి నృత్యం ప్రదర్శించారు. ఇదే క్రమంలో విద్యార్థులు భవ్య శ్రీ, ఆరోహి, అనన్య శ్రీ, ఉల్లాస ప్రమద, సమన్విత, అదితి, శ్రీనిత్య, మానస్విని, ఆరాధ్య, శ్రేష్ఠ శ్రీ, వైష్ణవి, అక్షిత, చైత్రిక, అద్వైత, శ్రీవేద, విక్శీలా, బిందు, శ్రీనిత, రెత్న దీర, సాయి దివ్య మానస్విని కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యార్థుల గురువులు, తల్లిదండ్రులు, ఆలయ నిర్వాహకులు, ప్రేక్షకుల సహకారం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రత్యేకంగా, విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహంగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పాఠశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏం గుండెరా వాడిది..! ఏకంగా నడి రోడ్డుపైనే.. మద్యం మత్తులో బీభత్సం

దిశ, డైనమిక్ బ్యూరో: కడప జిల్లా కమలాపురంలో మద్యం మత్తులో ఓ వ్యక్తి నడి రోడ్డుపై హంగామా సృష్టించాడు. పీకలదాకా మద్యం సేవించిన అతడు రోడ్డుపై కాలు మీద కాలు వేసుకుని కూర్చుని, 'నాగిని' డాన్స్ చేస్తూ వచ్చేపోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలిగించాడు. అకస్మాత్తుగా రోడ్డుపై ఇలా ప్రవర్తించడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానికులు అతడిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా, మరింత అల్లరి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## చేర్యాల రేణుక గార్డెన్‌లో
## బీఆర్ఎస్ విజయోత్సవ సన్మాన సభ...






కొమురవెల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** బీఆర్ఎస్ పార్టీ తరఫున ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శుక్రవారం చేర్యాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కొమురవెల్లి, చేర్యాల, దుళ్మిట్ట, మద్దూరు మండలాల్లో టీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను చేర్యాల రేణుక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచి తమను గెలిపించడం ఆనందకరమని అన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన బాధ్యత సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులపై ఉందని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ దాసరి పరుశరాములు.రాసులాబాద్ పచ్చిమట్ల అనూష.మద్దూర్ లో ఏడుగురు సర్పంచ్లులు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో భక్తుల రద్దీకి
## అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి...
### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలు...

వేములవాడ.**ఆకాంక్ష డిసెంబర్ 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సమ్మక్క%-%సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు మెరుగుపర్చాలని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న వసతుల పురోగతిపై ఆరా తీశారు.ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, పండుగలు మరియు జాతరల సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ పరిసరాల్లో క్యూలైన్లు, తాగునీరు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆలయ విస్తరణ పనుల్లో జాప్యం జరగకుండా వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో కోతుల భీభత్సం
### చైతన్య భారతి స్కూల్‌లో సామాగ్రి ధ్వంసం..
### భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు...

రాజన్న సిరిసిల్ల. **ఆకాంక్ష డిసెంబర్ 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ మితిమీరుతోంది. పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులు తాజాగా గాంధీనగర్‌లోని చైతన్య భారతి ప్రైవేట్ పాఠశాలపై దాడి చేసి భీభత్సం సృష్టించాయి. అకస్మాత్తుగా పాఠశాల ప్రాంగణంలోకి చొరబడిన కోతుల మంద, తరగతి గదుల్లోకి ప్రవేశించి అక్కడ ఉన్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను ముక్కలుముక్కలుగా చించివేసింది. పాఠశాల ఫర్నిచర్, ఇతర విద్యాసామగ్రిని కూడా ధ్వంసం చేసి చిందరవందరగా చేసింది.ఈ ఘటన జరిగిన సమయంలో తరగతి గదుల్లో విద్యార్థులు ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. అయితే కోతులు ఇంకా పాఠశాల పరిసరాల్లోనే తిరుగుతుండటంతో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం తాత్కాలికంగా పాఠశాలకు సెలవు ప్రకటించింది. పిల్లలను వెంటనే ఇళ్లకు పంపించి వేయడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మరింత పెరిగింది. కేవలం కోతులే కాకుండా పట్టణంలో వీధి కుక్కల సంచారం కూడా విపరీతంగా పెరిగి పోయిందని స్థానికులు వాపోతున్నారు. గాంధీనగర్‌తో పాటు పలు కాలనీల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో కోతులు గుంపులుగా తిరుగుతూ ఇళ్లపైకి ఎక్కడం, దుకాణాలపై దాడి చేయడం సాధారణంగా మారిందని చెబుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, కంటితుడుపు చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ పాఠశాల నడుస్తున్న సమయంలో కోతులు దాడి చేసి ఉంటే పరిస్థితి ఏంటి? మా పిల్లల ప్రాణాలకు భద్రత ఎవరు ఇస్తారు అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే భయంగా ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పట్టణ ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న కోతులు, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులు స్పందించి కోతుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, విద్యార్థులు, ప్రజల భద్రతను నిర్ధారించాలని సిరిసిల్ల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెద్దచెరువు ఆయకట్టు కాలువల ఆధునీకరణకు అడుగులు.
### మంత్రి ఉత్తమ్‌కు జగ్గారెడ్డి వినతి
### ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు...




హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 19:** సంగారెడ్డి నియోజకవర్గంలో కీలకమైన మల్కాపూర్ పెద్ద చెరువు ఆయకట్టు అభివృద్ధికి చర్యలు వేగం పుంజుకున్నాయి. పెద్దచెరువు ఆయకట్టు కు వెళ్లే నాలుగు కిలోమీటర్ల కాలువతో పాటు ఫీడర్ ఛానల్, అనుబంధ కాలువల ఆధునీకరణ చేపట్టాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.జగ్గారెడ్డి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈ పనులపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోనే విస్తీర్ణ పరంగా అతిపెద్దదైన మల్కాపూర్ పెద్దచెరువు దాదాపు 2,600 ఎకరాల ఆయకట్టును కలిగి ఉంది. దశాబ్దానికి పైగా సమగ్ర మరమ్మత్తులకు నోచుకోని ఈ చెరువు నిల్వ సామర్థ్యం సుమారు 0.8 టీఎంసీలుగా ఉంది. నియోజకవర్గంలోని ఆరు చెరువులకు మల్కాపూర్ పెద్దచెరువే ప్రధాన ఆధారం కావడంతో, దీని అభివృద్ధి రైతాంగానికి అత్యంత కీలకంగా మారింది.ప్రతిపాదిత పనులలో మేకవనంపల్లి కత్వా నుంచి మల్కాపూర్ పెద్దచెరువు వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర ఫీడర్ ఛానల్‌ను అభివృద్ధి చేయడం, పెద్దచెరువు నుంచి కలబ్ గూర్ గ్రామ పరిధిలోని నాగుల కుంట, మొగుళ్ల కుంట, గొల్ల కుంట, పులువాని కుంటల మీదుగా వెళ్లే సుమారు 9 కిలోమీటర్ల కాలువను ఆధునీకరించడం ఉన్నాయి. అలాగే మల్కాపూర్ పెద్దచెరువు నుంచి ఆయకట్టుకు వెళ్లే నాలుగు కిలోమీటర్ల పంట కాలువల అభివృద్ధి చేపట్టనున్నారు. స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ సూచనల మేరకు పెద్దచెరువు కట్టను బలోపేతం చేయడం, కట్ట వెడల్పు పెంపు, సుందరీకరణ పనులూ ప్రతిపాదనల్లో భాగంగా ఉన్నాయి. ఈ పనులు పూర్తయితే పెద్దచెరువు కింద ఉన్న అనుబంధ చెరువులు పూర్తిగా నిండే అవకాశం ఉండటంతో పాటు ఆయకట్టు విస్తీర్ణం పెరిగి సాగునీటి భద్రత మెరుగు పడనుంది. అంతేకాదు, మల్కాపూర్ పెద్దచెరువులో నీరు నిండుగా ఉండడం ద్వారా సంగారెడ్డి పట్టణంలో భూగర్భ జలాల స్థాయి కూడా సమృద్ధిగా ఉండే అవకాశం ఏర్పడుతుంది. సుందరీకరణ పనులు పూర్తయితే చెరువు పరిసర ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని నాయకులు పేర్కొన్నారు.

## ప్రకాశం జిల్లా త్రిపురాంతకం ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు...
### ఆలయాల ఆదాయానికి గండి..





పకాశం. **ఆకాంక్ష డిసెంబర్ 19:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు విస్తృతంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ప్రసిద్ధి గాంచిన శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమార్కులు యథేచ్ఛగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతుండటంపై భక్తులు, ఆలయ పరిరక్షణ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. త్రిపురాంతకం రెవెన్యూ సర్వే నంబర్ 703 పరిధిలోని చెరువు తోట్టు ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా, క్షేత్రస్థాయిలో నిర్మాణాలను నిలిపివేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు చెబుతున్నారు.ఆలయానికి సంబంధించిన శాంతి పూజలు, హోమాలు, అన్నప్రాసనలు, బారసాల వంటి కార్యక్రమాలతో పాటు, మరణానంతర పెద్ద కర్మలు కూడా అక్రమంగా నిర్మించిన గణపతి మందిరాల్లో నిర్వహించడంతో ప్రసిద్ధి ఆలయాల హుండీ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆలయ భక్తులు వాపోతున్నారు. కులాల పేర్లు, సత్రాల పేర్లు, అన్నదానం పేరిట అక్రమ కట్టడాలకు తెరలేపుతూ ఆలయాల ఆదాయాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ అధికారులను వివరణ కోరగా తమ పరిధిలో చర్యలు తీసుకునే అధికారం లేదని సమాధానం ఇస్తుండగా, రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టివేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామ రెవెన్యూ అధికారి నోటీసులు కూడా ఇవ్వకుండా “నేనేమి చేయలేను” అన్నట్టుగా వ్యవహరించారని ఫిర్యాదుదారులు చెబుతున్నారు. మండల రెవెన్యూ అధికారి మాత్రం విఆర్ఓను పంపి నిర్మాణాలు ఆపమని చెప్పామని వివరణ ఇచ్చినప్పటికీ, గురువారం సాయంత్రం 5.30 గంటల వరకూ అక్రమ నిర్మాణాలు కొనసాగినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఫిర్యాదులు పెరుగుతుండటంతో ఆక్రమణ దారులు రాత్రివేళల్లోనూ నిర్మాణాలు చేపట్టి, ఒకసారి కట్టేస్తే ఎవరూ ఏమీ చేయలేరనే ధోరణితో ముందుకు వెళ్తున్నారని విశ్వసనీయ సమాచారం.ఇక ప్రభుత్వ భూములకు రక్షణ లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా మారింది. ప్రభుత్వ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు మిన్నకుండిపోతున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి.ప్రసిద్ధి ఆలయాల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక అక్రమాలకు అధికారిక ముద్ర వేస్తారా? అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత....

రాజన్న సిరిసిల్ల**ఆకాంక్ష డిసెంబర్ 19:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద గ్రూప్ ప్రమాద బీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించింది. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఇద్దరు లబ్ధిదారులకు రూ. ఐదు లక్షల చొప్పున బీమా ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందగా, అతని భార్య కూన లావణ్యకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద గ్రూప్ ప్రమాద బీమా ద్వారా రూ. ఐదు లక్షలు మంజూరయ్యాయి. అదే విధంగా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవ శాత్తు మృతి చెందడంతో అతని తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాలో కూడా రూ. ఐదు లక్షలు జమయ్యాయి.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ బీమా పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్‌తో పాటు సంబంధిత అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఎన్నికైన మద్దెవేని రవి యాదవ్
## కు బియ్యపు శంకర్ యాదవ్ అభినందనలు...



ఓదెల.**ఆకాంక్ష డిసెంబర్ 19:** ఇటీవల తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గోపరపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన మద్దెవేని రవి యాదవ్ కు తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి బియ్యపు శంకర్ యాదవ్ అభినందనలు తెలియచేసారు. ప్రజలకు అందుబాటులో వుంటూ, గ్రామ సమస్య లను సకాలంలో పరిష్కరిస్తూ, ముఖ్యంగా రైతు లకు అండగా వుంటూ,సర్పంచ్ పదవి కి వన్నె తేవాలని గోపరపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దిదాలని కోరారు.భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు..

## కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలి.
### టిటిడి అధికారులకు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ...




తిరుమల **ఆకాంక్ష డిసెంబర్ 19:** తిరుమల,తిరుపతి దేవస్థానం పాలకవర్గానికి,అధికారులకు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.పరకామణిలో చోరీ ఘటనపై ప్రత్యేకంగా విచారిస్తున్న హైకోర్టు శుక్రవారం టీటీడీకి పలు ఆదేశాలతో పాటు సూచనలు చేసింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని ఇందుకు గాను ఏఐ అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని వెల్లడించింది.పరకామణిలో దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని పేర్కొంది. కానుకల వర్గీకరణ, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని, విలువైన లోహాలు వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపింది.8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈనెల 26కు వాయిదా వేసింది . నిందితుడు రవికుమార్ , అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్‌కవర్‌లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది.

## బయటకు రావొద్దు..
### బంగ్లా అల్లర్ల నేపథ్యంలో భారతీయులకు కీలక హెచ్చరిక..



న్యూఢిల్లీ **ఆకాంక్ష డిసెంబర్ 19:** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో మళ్లీ అల్లర్లు చెలరేగాయి.కాల్పుల్లో గాయపడిన బంగ్లాదేశ్‌కు చెందిన సాంస్కృతిక సంస్థ ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ బిన్ హదీ మృతితో నిరసనకారులు విధ్వంసం సృష్టించారు. ఢాకా సహా పలు నగరాల్లో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, మీడియా సంస్థలపై దాడులు చేసి ధ్వంసం చేశారు. భారత్, అవామీలీగ్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తాజా ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది.బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న భారతీయులు,భారత విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ సూచించింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. ఏదైనా సాయం కావాలంటే హైకమిషన్, అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది.

## రామగుండంలో బూడిద దందా..
## నెలకు రూ.5 కోట్ల అక్రమ సంపాదన...
### ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌పై బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు...
### ఫుట్‌బాల్ కోసం రూ.10 కోట్ల ఖర్చుపై సింగరేణి యాజమాన్యంపై ఆగ్రహం...




గోదావరిఖని**ఆకాంక్ష డిసెంబర్ 19:** రామగుండం నియోజకవర్గంలో బూడిద దందా జోరుగా సాగుతోందని ఈ అక్రమ వ్యాపారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రత్యక్షంగా అండగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుందనపల్లి, ఎల్కలపల్లి ప్రాంతాల్లో ఉన్న బూడిద చెరువుల నుంచి నిత్యం వందలాది ట్రక్కుల బూడిదను వివిధ ప్రాంతాలకు తరలిస్తూ భారీగా అక్రమ సంపాదన జరుగుతోందని చెప్పారు.ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమ నుంచి వచ్చే బూడిదను తరలించేందుకు భూ నిర్వాసితులకు అవకాశం కల్పించాల్సి ఉండగా, అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యే అనుచరులే ఈ దందాను తమ గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ అక్రమ రవాణా ద్వారా నెలకు సుమారు రూ.5 కోట్ల వరకు ఆదాయం వస్తోందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ప్రైవేటు జేబుల్లోకి వెళ్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం ప్రాంతం ఇప్పటికే సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల కారణంగా తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని హరీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గనుల నుంచి ఎగిసిపడుతున్న ధూళి, బూడిద వల్ల ప్రజలు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాల్సిన సింగరేణి యాజమాన్యం మాత్రం ప్రజారోగ్యాన్ని విస్మరిస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా ఫుట్‌బాల్ ఘటనపై జరుగుతున్న పరిణామాలను ఆయన వివరించారు. సింగరేణికి సంబంధం లేని వ్యక్తి ఫుట్‌బాల్ ఆడేందుకు హైదరాబాద్‌కు వెళ్లిన సందర్భంలో, అతని ప్రయాణం, ఏర్పాట్ల కోసం సింగరేణి యాజమాన్యం దాదాపు రూ.10 కోట్ల వరకు ఖర్చు చేసిందని ఆరోపించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాల్సిన నిధులను, రాజకీయ అండదండలతో వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశారని మండిపడ్డారు.ఈ ఫుట్‌బాల్ వ్యవహారం బయటకు రావడంతో కార్మిక సంఘాలు, స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గనుల్లో పనిచేసే కార్మికులకు కనీస భద్రతా పరికరాలు, వైద్య సదుపాయాలు లేవని, కానీ ఫుట్‌బాల్ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అన్యాయమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. ఈ ఖర్చులపై అంతర్గత విచారణ జరగాలని, ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించిన పూర్తి లెక్కలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అలాగే ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కుటుంబ ప్రయోజనాల కోసం ప్రభుత్వ, సింగరేణి నిధులు వృథా చేస్తున్నారని హరీష్ రెడ్డి ఆరోపించారు. ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, దీనిపై ప్రజలు కళ్లుతెరచి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.మరోవైపు రైతుల పరిస్థితిపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రైతు బంధు, రైతు భరోసా పథకాలు ఇప్పటివరకు అమలు కాలేదని, రైతులు ఆర్థిక ఇబ్బందులతో కష్టపడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రభుత్వ పెద్దలు తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న బూడిద దందా, సింగరేణి నిధుల దుర్వినియోగం, ఫుట్‌బాల్ ఖర్చుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, అవసరమైతే న్యాయపోరాటానికి కూడా వెళ్తామని హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీని ఉక్కిరి
## బిక్కిరి చేస్తోన్న వాయు కాలుష్యం..



న్యూఢిల్లీ **ఆకాంక్ష డిసెంబర్ 19:** దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. శుక్రవారం ఉదయం గాలి నాణ్యత సూచిక 380కి పడిపోయింది. తీవ్ర కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడి పోయింది. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.దృశ్యమానత పడిపోవడంతో ఇవాళ ఉదయం ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 152 విమానాలు రద్దయ్యాయి. వాటిలో 79 డిపార్చర్స్ కాగా, 73 అరైవల్స్ ఉన్నాయి. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పలు విమానాలు రద్దుకాగా, మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలిపింది. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు ఫ్లైట్ స్టేటస్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది. ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు కూడా తమ ప్రయాణికులకు ఇలాంటి సూచనలే చేశాయి. ప్రస్తుతం ఢిల్లీ-ఎన్సీఆర్, నోయిడా, ఘజియాబాద్‌లో దృశ్యమానత 100 మీటర్లుగా ఉంది.ఢిల్లీలోని 39 ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో ఏకంగా 14 కేంద్రాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదయ్యాయి. అత్యధికంగా ఆర్కే పురంలో గాలి నాణ్యత సూచిక 447గా నమోదైంది. ఆ తర్వాత ఆనంద్ విహార్, వివేక్ విహార్, సిరిఫోర్ట్ ప్రాంతాల్లో 442గా నమోదైంది. ద్వారకా సెక్టార్-8లో 429, నెహ్రూ నగర్‌లో 425, ఎన్ఎస్ఐటీ ద్వారకా ప్రాంతంలో 423, డాక్టర్ కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్‌లో 423, ఓఖ్లా ఫేజ్-2లో 422గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి.

## కర్ణాటక లో సీఎం మార్పు పై ఇంకా కొనసాగుతూనే ఉన్న సందిగ్ధత...



బెంగళూర్ **ఆకాంక్ష డిసెంబర్ 19:** కర్ణాటక లో సీఎం మార్పుపై సందిగ్ధత ఇంకా కొనసాగుతూనే ఉంది. త్వరలో కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందని, డీకే శివకుమార్ సీఎం అవుతారని డీకే వర్గం ప్రచారం చేస్తుండగా.. సీఎం మార్పు జరిగే అవకాశం లేదని, పూర్తిగా ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య సంకేతాలు ఇస్తున్నారు. ఈ విషయంపై ఆయన తాజాగా మరోసారి స్పందించారు. అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం పదవి షేరింగ్‌కు సంబంధించి నాడు (అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత) ఎలాంటి ఒప్పందం జరగలేదని చెప్పారు. నేను ఇప్పటికే ఒకసారి ఐదేళ్లు సీఎం పనిచేశాను. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యాను. నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది. సీఎం పదవిని ఇద్దరు వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు' అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రతిపక్షాల కామెంట్స్‌కు స్పందనగా.. ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య చెప్పడం గత నాలుగు రోజుల్లో ఇది రెండోసారి.గత మంగళవారం కూడా ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల కామెంట్స్‌కు స్పందిస్తూ ఇప్పుడు మళ్లీ చెబుతున్నా. ప్రస్తుతం నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఇక ముందు కూడా నేను ముఖ్యమంత్రిగా ఉంటా' అని వ్యాఖ్యానించారు. కాగా సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య వివాదం చాలారోజులుగా కొనసాగుతోంది. ఈ విషయం హైకమాండ్ సైతం జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చింది. అయినా ప్రయోజనం లేదు. సీఎం మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతూనే ఉంది.

## ఎయిర్‌పోర్టులపై అదానీ గ్రూప్ లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు...



న్యూడిల్లీ **ఆకాంక్ష డిసెంబర్ 19:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ రాగల ఐదేళ్లలో ఎయిర్‌పోర్టులపై లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. ఏవియేషన్ సెక్టార్ ఏటా 15 నుంచి 16 శాతం వృద్ధి నమోదు చేయనుందన్న అంచనాల నేపథ్యంలో అదానీ గ్రూప్ ఎయిర్‌పోర్టులపై భారీ పెట్టుబడులకు ప్లాన్ చేసింది. ఈ విషయాన్ని గౌతమ్ అదానీ చిన్న కుమారుడు,అదానీ ఎయిర్‌పోర్ట్స్ డైరెక్టర్ జీత్ అదానీ వెల్లడించారు. అదానీ గ్రూప్ ఈ నెల 25న నవీ ముంబై ఎయిర్‌పోర్టులో కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నామని అదానీ గ్రూప్ ప్రకటించింది. అదానీ గ్రూప్ ఎక్స్‌పాండింగ్ పోర్టుఫోలియోలో నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం కొత్తగా చేరుతోంది. ఈ ఎయిర్‌పోర్టును నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ అభివృద్ధి చేసింది. లో అదానీ గ్రూప్‌కు 74 శాతం వాటా ఉంది.ఈ ఎయిర్‌పోర్టును ప్రాథమికంగా రూ.19,650 కోట్ల వ్యయంతో, ఏడాదికి రెండు ప్రయాణికుల కెపాసిటీతో నిర్మించారు. తర్వాత దీన్ని ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికుల కెపాసిటీకి విస్తరించనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ కడప జిల్లాలో దారుణం...

వేంపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో 8వ తరగతి మైనర్ బాలిక ప్రసవం...




అమరావతి **ఆకాంక్ష డిసెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ కడప జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. పులివెందులలో మైనర్ బాలిక ప్రసవించింది. వేంపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో మైనర్ బాలిక 8వ తరగతి చదువుతుంది. బాలిక గర్భం దాల్చిన విషయాన్ని కుటుంబ సభ్యులు గోప్యంగా ఉంచారు. గురువారం మైనర్ బాలికకు పురిటి నొప్పులు రావడంతో వేంపల్లిలోని ఇంటి వద్ద ప్రసవం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పరిస్థితి విషమించడంతో పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మైనర్ బాలిక ఆడపిల్లకు జన్మనిచ్చింది. పోలీసులు కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు.

## అమెరికాలోని నార్త్ కరోలినాలో ఘోర విమాన ప్రమాదం..

ఏడుగురు దుర్మరణం



న్యూయార్క్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** అమెరికాలోని నార్త్ కరోలినా ప్రాంతంలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. షార్లెట్‌కు ఉత్తరాన 45 మైళ్ల దూరంలో స్టేట్స్ విల్లే రీజనల్ విమానాశ్రయంలో సి550 జెట్ విమానం ల్యాండ్ అవుతుండగా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. విమానాశ్రయం తాత్కాలికంగా మూసివేశామని ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగినప్పుడు కొద్దిపాటి వర్షం కురిసినట్టు సమాచారం. మృతులలో మాజీ నాస్ కార్ డ్రైవర్ స్టార్ గ్రెగ్ బిఫిల్ కూడా ఉన్నారు. విమానం మొదట టేకాఫ్ అయిన తర్వాత వెనక్కి తిప్పడంతో అది కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ అధికారులు వెల్లడించారు. సాంకేతిక లోపంతో విమానం టేకాఫ్ కాగానే ల్యాండింగ్ చేశారని తెలిసింది

## ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడలో దారుణం..

పది రూపాయాలు ఇవ్వలేదని వ్యక్తి హత్య..




అమరావతి, **ఆకాంక్ష డిసెంబర్ 19:** మద్యం తాగేందుకు పది రూపాయాలు ఇవ్వలేదన్న కారణంతో ఓ వ్యక్తిని బాలుడు కత్తితో పొడిచి చంపిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడ నగరంలోని కొత్తపేట ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొత్తపేటకు చెందిన తాతాజీ (48) అనే వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన ఓ బాలుడు (17) మద్యం తాగడానికి పది రూపాయాలు ఇవ్వాలని కోరాడు. డబ్బులు ఇవ్వలేమని తాతాజీ నిరాకరించడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి వాగ్వాదంగా మారింది. ఈ ఘర్షణ క్షణాల్లోనే హింసాత్మకంగా మారి, ఆగ్రహానికి లోనైన బాలుడు కత్తి తీసుకుని తాతాజీపై దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన తాతాజీ అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు.స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. నిందితుడైన బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని వెల్లడించారు

## గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారు..

కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్‌ఎస్‌తోనే ఉన్నారు: కేటీఆర్



హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు.సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకు పోవాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

## మెస్సీ పది నిమిషాల ఈవెంట్‌కు రూ.10 కోట్లు...

సింగరేణి ఆవిర్భావ వేడుకలకు రూ.8 లక్షలేనా...?

కార్మికుల ఆత్మగౌరవంపై దాడి...

టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి...

గోదావరిఖని. **ఆకాంక్ష డిసెంబర్ 19:** పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలోని గోదావరి 8 ఇంక్లైన్ కాలనీలో ఉన్న ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణి సంస్థకు చెందిన నిధుల వినియోగం కార్మికుల సంక్షేమానికి కాకుండా రాజకీయ అవసరాలకు, అనవసరమైన ప్రచార కార్యక్రమాలకు మళ్లుతోందని ఆరోపించారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రతి సంవత్సరం పండుగలా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గతంలో ఏరియాల వారీగా రూ.47 లక్షల వరకు కేటాయింపులు జరిగితే, ఈసారి కేవలం రూ.8 లక్షలు మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు. ఇది సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని నేరుగా దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు.సింగరేణి కార్మికులు తమ చెమట చుక్కలను, రక్తాన్ని ధారపోసి బొగ్గును వెలికి తీస్తూ సంస్థను లాభాల బాట పట్టించారని అలాంటి కార్మికులే సంబరంగా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవానికి నిధులు కేటాయించలేని పరిస్థితి రావడం బాధాకరమని రాజిరెడ్డి వ్యాఖ్యానించారు. కార్మికుల సొమ్మును కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు వాటిని పక్కదారి పట్టిస్తూ ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నారని విమర్శించారు. కార్మికుల పండుగగా భావించే వేడుకలను నిర్లక్ష్యం చేస్తూ, అనవసరమైన ఖర్చులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా కార్మికులను అవమానిస్తున్నారని మండిపడ్డారు.మెస్సీ ఫుట్‌బాల్ ఈవెంట్‌లో కేవలం పది నిమిషాల ఆట కోసం సింగరేణి యాజమాన్యం రూ.10 కోట్ల వరకు స్పాన్సర్‌షిప్ ఇవ్వడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నించారు. అదేవిధంగా రాజు సివిల్ అభయహస్తం పేరిట కోట్ల రూపాయలు చెల్లింపులు జరుగుతున్నాయని, సిఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధుల పేరిట వందల కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు, వీధిలైట్ల పేరుతో కార్మిక ప్రాంతాల్లో, కార్మికుల క్వార్టర్లలో ఖర్చు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నేరుగా దుర్వినియోగం చేస్తోందని తెలిపారు.గతంలో ఆర్జిటు ఏరియాకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం రూ.2 లక్షల 80 వేల వరకు కేటాయింపులు జరిగాయని, ఈ సంవత్సరం మాత్రం కేవలం రూ.50 వేలే కేటాయించడం చూస్తే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పండుగలా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవాన్ని మరిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొంతమంది ఉద్యోగులకు అందించే ఉత్తమ కార్మిక అవార్డులను కూడా ఇవ్వలేని స్థితి ఏర్పడిందని, ఇదేనా కార్మికులకు ఇచ్చే గౌరవమని ప్రశ్నించారు.సింగరేణి నిధులు ఎటు వెళుతున్నాయనే ప్రశ్న ఈ రోజు ప్రతి కార్మికుడి మనసులో ఉందని రాజిరెడ్డి అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి నిధులను పక్కదారి పట్టిస్తున్న ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన హెచ్చరించారు. కార్మికుల శ్రమతో ఏర్పడిన సంపదను కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిందేనని స్పష్టం చేశారు.గతంలో మాదిరిగానే ప్రతి ఏరియాకు కనీసం రూ.3 లక్షల చొప్పున సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించి, కార్మికులు, కార్మిక కుటుంబాలు అందరూ సంబరంగా, పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికుల హక్కు అని, దీనిపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.ఈ పత్రికా సమావేశంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, బేతి చంద్రయ్య, అబ్బ శ్రీనివాస్ రెడ్డి, ముసుగుల అనిల్ రెడ్డి, మామిడి తిరుపతి, హరిప్రసాద్, బొడ్డు రమేష్, శశాంక్, మార్కు నరేష్, మహేందర్, కమలాకర్, శ్రీనివాస్, తిరుమల్ రవి, చంద్రశేఖర్, తిరుపతి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని సంఘం అభిప్రాయాలను సమర్థించారు.

## మూగ జీవాలకు ఆహారం అందిస్తే వివిధ ప్రయోజనాలు...

నొక్కి చెపుతున్న జోతిష్య శాస్త్రం...



హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** జీవ ఆవిర్భావం జరిగిన నాటి నుంచి జంతువులకు, మనుషులకు మధ్య విడదీయరాని సంబంధం ఏర్పడింది. ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ జీవుల్లో కొన్ని మనవుడి జీవితంలో భాగమైపోయాయి. ప్రతి పనిలో సహాయంగా ఉండడమే కాకుండా.. ఎప్పటికప్పుడు ఆవి మనిషి పట్ల విశ్వాసాన్ని చూపుతున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జంతువులను పట్టించుకునే వారు కరువైపోతున్నారు. జోతిష్య శాస్త్రం ప్రకారం.. మూగ జీవాలకు ఆహారం అందిస్తే వివిధ ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

### శునకాలు..

శునకాలు.. కేతు గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. అందువల్ల మీ జీవితంలో ఏదైనా సమస్య ఉంటే.. లేదా పనులకు తీవ్ర అంతరాయం కలుగుతుంటే.. ప్రతి రోజు శునకాలకు ఆహారం పెట్టాలి. వీధి కుక్కలు అయినా సరే. అలా చేయడం వల్ల కేతు ప్రభావం తొలగిపోతుంది. అంతేకాకుండా.. ఇంట్లో కుక్కను పెంచుకోవడం వల్ల ప్రతికూల ప్రభావం సైతం దూరమవుతుంది.

చేపలకు ఆహారం పెట్టడం వల్ల..

చేపను శ్రీవిష్ణువు ప్రతిరూపంగా భావిస్తారు. ప్రతి రోజు ఉదయం చేపలకు ఆహారం పెట్టడం శుభకరంగా భావిస్తారు. ఇవి గురు గ్రహంతో సంబంధం కలిగి ఉంటాయి. ప్రతి రోజూ చేపలకు ఆహారం పెట్టడం వల్ల చెడు గ్రహాల ప్రభావం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇంట్లో సానుకూల శక్తి సైతం నెలకొంటుంది.

### పిల్లులు..

రాహువుతో కనెక్ట్ అయి ఉంటాయి. పిల్లులు ఎదురు రావడాన్ని కొందరు అశుభంగా పరిగణిస్తారు. అందులో వాస్తవం లేదు. కేతు లేదా రాహు గ్రహం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. ప్రతి రోజూ పిల్లులకు ఆహారం అందించడం వల్ల శుభం జరుగుతుంది. అలాగే పిల్లులను కొట్టడం, తిట్టడం వంటివి చేయకూడదు.

### ఆవు..

ఆవును శ్రీలక్ష్మీదేవి ప్రతిరూపంగా పూజిస్తారు హిందూ ధర్మం ప్రకారం గోవును తల్లిగా గౌరవిస్తారు. ప్రతి శుక్రవారం ఆవుకు పచ్చి గడ్డి తినిపిస్తే.. ఆ మహాలక్ష్మీ దయ చూపిస్తుందంటారు. అంతేకాదు ఇంట్లో శుభం జరుగుతుందని చెబుతారు. నల్ల ఆవుకు ఆహారం అందించడం వల్ల శని అరిష్ట ప్రభావం సాధ్యమైనంతగా తగ్గుతాయని చెబుతారు.

### ఏనుగు..

ఏనుగు సైతం లక్ష్మీదేవితో సంబంధం కలిగి ఉంటుంది. వీటికి ఆహారం అందించడాన్ని పవిత్రంగా భావిస్తారు. ఏనుగు.. గురు గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. నగదు సమస్యలు ఎదుర్కొంటుంటే.. ఏనుగుకు ఆహారం ఇవ్వడం శుభమని చెబుతారు. ఒక వేళ ఏనుగుకు ఆహారం అందించలేకున్నా.. దాని ఫొటోను ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని అంటారు.

### కోతి..

కోతిని హనుమంతుడికి ప్రతిరూపంగా భావిస్తారు. వీటికి ఆహారం పెట్టడాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. వీటికి అంగారక గ్రహంతో సంబంధం కలిగి ఉంటుంది. వీటికి అరటి పండ్లు అంటే అమితమైన ఇష్టం. ప్రతి మంగళవారం కోతులకు అరటి పండ్ల పెట్టడం వల్ల చాలా మంచి జరుగుతుంది. జీవితంలో సానుకూల ఫలితాలు అందుతాయని చెబుతారు.

## నిర్మల్ జిల్లా లింగాపూర్‌లో వినూత్న సర్పంచ్ చొరవ...

కోతుల బెడదకు చెక్ పెట్టిన యువ సర్పంచ్ ఎలుగుబంటి వేషంతో గ్రామంలో సంచారం...



నిర్మల్. **ఆకాంక్ష డిసెంబర్ 19:** నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామంలో కోతుల బెడదతో అల్లాడుతున్న గ్రామస్తులకు కొత్త సర్పంచ్ వినూత్న ఆలోచనతో ఊరట కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవలే ఎన్నికైన యువ సర్పంచ్ కుమ్మరి రంజిత్, గ్రామంలో కోతులను తరిమి కొట్టేందుకు స్వయంగా ఎలుగుబంటి వేషం ధరించి ఆశ్చర్యపరిచారు.గ్రామంలోని పంట పొలాలు, ఇళ్లపై కోతుల దాడులు పెరిగిపోవడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా శాశ్వత పరిష్కారం కనిపించక పోవడంతో, సమస్యకు తక్షణ ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో సర్పంచ్ ఈ వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఎలుగుబంటి వేషంలో గ్రామ వీధులు, పొలాల వైపు తిరగడంతో కోతులు భయపడి పరారయ్యాయి. ఒక్కసారిగా కనిపించిన 'ఎలుగుబంటి'ని చూసి చెట్లపై నుంచి దూకుతూ కోతులు అడవుల వైపు పరుగులు తీశాయి. దీంతో గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న కోతుల బెడద తగ్గినట్టు గ్రామస్తులు చెబుతున్నారు.సమస్యను అధికారులపై నెట్టివేయకుండా స్వయంగా ముందుకు వచ్చి పరిష్కారం చూపిన యువ సర్పంచ్ రంజిత్‌ను గ్రామస్థులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. "ఇలాంటి వినూత్న ఆలోచనలతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది" అంటూ పలువురు గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ, తక్షణ పరిష్కారాల కోసం కొత్త మార్గాలు అన్వేషిస్తున్న యువ సర్పంచ్ చొరవ లింగాపూర్‌లో చర్చనీయాంశంగా మారింది.

## రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయిని పట్టివేత...



హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐటి ఉద్యోగుల టార్గెట్ చేసుకొని గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు పట్టుకున్నారు. సోహెల్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను మాదాపూర్ ఎస్ఒటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర లోని నాందేడ్ నుండి గంజాయి తెచ్చి ఐటి ఉద్యోగులకు సోహెల్ సరఫరా చేస్తున్నారు. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన 5 మంది కస్టమర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలి...

.కొత్తగా ఎన్నికైన సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దిశానిర్దేశం..



నేన్నల్.**ఆకాంక్ష డిసెంబర్ 19:** నేన్నల్ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్లని భావించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు.అధికారం వచ్చిందని అహంకారానికి తావివ్వకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై వారి మన్ననలు పొందాలని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని, పంచాయతీ స్థాయిలో పారదర్శక పాలన అందించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకోవాలని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దృక్పథం అవసరమని అన్నారు.అలాగే ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థులు ఎవరూ అధైర్యపడవద్దని దుర్గం చిన్నయ్య హితవు పలికారు. రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు వస్తాయని, ఓడిపోయిన వారిని కూడా అక్కున చేర్చుకుని నాయకులుగా తయారు చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ, గ్రామ ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,



# నా ఇష్టాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు.. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి స్పందించిన స్మృతీ

స్మృతీ మందాన.. ప్రముఖ క్రికెటర్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యక్తిగత కారణాలవల్ల వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ సంగీత స్వరకర్త పలాశ్ ముచ్చల్ తో ప్రేమలో పడి ,ఈ ఏడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లికి కూడా అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే సడన్ గా స్మృతీ మందాన తండ్రి హాస్పిటల్ పాలవడం.. ఆ మరుసటి రోజు పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్లో అనారోగ్యంతో చేరారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అనుకున్న ఈ జంట సడన్గా పెళ్లిని రద్దు చేసుకుంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఇకపోతే వీరిద్దరూ పెళ్లి రద్దు చేసుకోవడానికి అసలు కారణాన్ని తెలియజేయలేదు. కానీ తమ నిర్ణయాన్ని గౌరవించాలని, తమ గోప్యతకు భంగం కలిగించకూడదు అంటూ సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించిన విషయం తెలిసింది. ఇకపోతే ఇప్పుడు పెళ్లి రద్దు తర్వాత తొలిసారి ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్మృతీ మందాన చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా తనను ఎవరు అర్థం చేసుకోలేదని, ఇక దానికంటే మించింది మరొకటి లేదు అంటూ చెప్పుకొచ్చింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమ్మిట్ లో పాల్గొన్న స్మృతీ మందాన మాట్లాడుతూ.. "క్రికెట్ కంటే నాకు మరేది కూడా ఇష్టం లేదు. ఇండియన్ జెర్సీ ధరించామంటే సమస్యలన్నింటినీ పక్కన పెట్టేసి.. ఎలాగైనా సరే విజయం సాధించాలనే కోరిక మనలో బలంగా పాతుకుపోతుంది. ముఖ్యంగా ఆ ఆలోచన మాత్రమే జీవితంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. నిజానికి నాకు చిన్నప్పుడే బ్యాటింగ్ పట్ల ఎంతో పిచ్చి ఉండేది. కానీ దానిని ఎవరూ అర్థం చేసుకోలేదు. అయితే నా మనసులో నేను ఎప్పటికైనా ప్రపంచ ఛాంపియన్ అని పిలవబడాలని కోరుకున్నాను. కి ఊపిరి పోసే ప్రాజెక్ట్ ఏది..? నిజానికి నేను ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని. దేని గురించి ఎక్కువగా ఆలోచించి నా జీవితాన్ని కష్టాల మయం చేసుకోను. నేను నమ్మేది ఒక్కటే తెరవెనుక ఎంత పనిచేసిన మైదానంలో ఏం చేస్తున్నారు అనేదే అందరూ చూసి తీర్పు ఇస్తారు. కానీ నేను.. నన్ను లేదా జట్టు గురించి తీర్పు చెప్పేది మనం తెర వెనుక చేసే పని మాత్రమే". అంటూ స్మృతి మందాన చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం! స్మృతీ మందాన విషయానికి వస్తే.. స్మృతి శ్రీనివాస్ మందాన ఈమె భారత మహిళా జాతీయ జట్టు తరఫున ఆడే భారత క్రికెటర్ గా పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో విజయాలను అందుకుంది. 2018 జూన్ లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈమెను ఉత్తమ మహిళ అంతర్జాతీయ క్రికెటర్ గా పేర్కొంది. ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా 2018లో ఎంపికయింది అలాగే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈమెకు ఉత్తమ మహిళా క్రికెటర్ గా అవార్డును ప్రధానం చేశారు.

# అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే!



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివోషనల్ టచ్ తో కూడిన మాస్ సినిమా కావడంతో ఫ్యామిలీస్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓవర్సీస్ బిజినెస్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అఖండ ముందు వరకు బాలకృష్ణ సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉండేది. కానీ అఖండ సినిమా ఆ లెక్కలను మార్చేసింది. దీంతో సీక్వెల్ కు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం ఓవర్సీస్ రైట్స్ మొత్తం ఒకే బయ్యర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మొదట అనుకున్న డీల్ కు, ఇప్పటి పరిస్థితికి కొంత తేడా వచ్చింది. సినిమా విడుదల వాయిదా పడటం, అనుకున్న సమయానికి రాకపోవడంతో ఫైనాన్షియల్ గా డీల్స్ లో కొన్ని మార్పులు జరిగాయట. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? దీంతో ఇప్పుడు నార్త్ అమెరికాలో 'అఖండ 2' బ్రేక్ ఈవెన్ టార్గెట్ రివైజ్ అయినట్లు సమాచారం. లేటెస్ట్ ట్రేడ్ లెక్కల ప్రకారం ఈ సినిమా అక్కడ సేఫ్ జోన్ లోకి రావాలంటే ఏకంగా 1.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సి ఉందట. ఇది చిన్న టార్గెట్ ఏమీ కాదు. బాలయ్య కెరీర్ లోనే ఇది ఓవర్సీస్ లో అత్యంత పెద్ద టార్గెట్ అని చెప్పవచ్చు. గతంలో బాలయ్య సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించినా, ఈ మార్క్ ను టచ్ చేయడం అనేది ఒక సవాలే. ఎందుకంటే బాలకృష్ణ కెరీర్ లో అక్కడ హైయెస్ట్ గ్రాసర్స్ గా నిలిచిన సినిమాలు కూడా ఈ నెంబర్ కు కొంచెం దూరంలోనే ఆగిపోయాయి. ఉదాహరణకు సూపర్ హిట్ అయిన 'భగవంత్ కేసరి' అక్కడ సుమారు 1.26 మిలియన్ డాలర్లు రాబట్టింది. అలాగే 'వీరసింహారెడ్డి' కూడా దాదాపు అదే రేంజ్ లో కలెక్షన్స్ సాధించింది. అంటే ఇప్పుడు 'అఖండ 2' హిట్ అనిపించుకోవాలంటే బాలయ్య తన పాత రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, కెరీర్ బెస్ట్ ఫిగర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! నిజానికి 1.5 మిలియన్ డాలర్లు అనేది మిగతా స్టార్ హీరోలకు సాధారణ విషయం కావచ్చు కానీ, బాలయ్య మార్కెట్ కు ఇది గట్టి టార్గెట్. సినిమా టాక్ ఏమాత్రం తేడా కొట్టినా బయ్యర్లకు నష్టాలు తప్పవు. కేవలం ఆరంభంలో వచ్చే ఓపెనింగ్స్ మీదే కాకుండా, లాంగ్ రన్ ఉంటేనే ఈ బ్రేక్ ఈవెన్ మార్క్ ను దాటగలరు. అయితే అఖండ సిరీస్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్, శివ తత్వం సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఈ టార్గెట్ ను రీచ్ అవ్వడం అసాధ్యమేమీ కాదు. కాకపోతే కంటెంట్ ఎక్స్ట్రార్డినరీగా ఉండాలి. మామూలు హిట్ టాక్ వస్తే సరిపోదు, బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే నార్త్ అమెరికాలో బాలయ్య ఈ 1.5 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటగలరు. మరి బాలయ్య ఈ టార్గెట్ ను ఎలా ఛేదిస్తారో చూడాలి.

# బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం!



**ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి.**

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒక్కో అప్డేట్ తో మేకర్స్ వాటిని పెంచుకుంటూ పోతున్నారు. కొత్త కొత్త అప్డేట్స్ తో సందడి చేస్తూ మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? మేకర్స్ కూడా అదే నమ్మకంతో ఉన్నారు. ముఖ్యంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను అని చెప్పాలి. ఎందుకంటే ఆయనకు ఇప్పుడు భారీ హిట్ అవసరం. చాలా కీలకం కూడా. బాలయ్యతో అఖండ చేసి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న బోయపాటి.. ఆ తర్వాత నుంచి ఇప్పటి ఒక్క మూవీ మాత్రమే రూపొందించారు. అదే రామ్ పోతినేని స్కంద. భారీ అంచనాల మధ్య రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన స్కంద మూవీ డిజాస్టర్ గా మిగిలింది. ఆ సమయంలో బోయపాటి శ్రీను విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. స్కంద తర్వాత అఖండ 2 తాండవంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమాతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! అయితే బోయపాటి, బాలయ్య కాంబినేషన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే వారి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. ఒక్కటి కూడా నిరాశపరిచిందని చెప్పలేం. సింహా, లెజెండ్, అఖండ.. మూడు కూడా ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయ్యాయి. కాబట్టి ఇప్పుడు అఖండ 2 క్లిక్ అవుతుందని కూడా అంచనాలు ఉన్నాయి. ఆ సినిమా కోసం బోయపాటి కొన్ని నెలల పాటు స్క్రిప్ట్ వర్క్ చేశారు. దర్శకత్వం వహించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టు మూవీని తీర్చిదిద్దారని తెలుస్తోంది. అదే సమయంలో అఖండ విజయం.. బోయపాటికి నెక్స్ట్ మూవీ విషయంలో హెల్ప్ అవుతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఆయన తన తదుపరి సినిమా చేయనున్నారని సమాచారం. మరి అఖండ 2 తాండవం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో వేచి చూడాలి.



# ప్రభాస్ ను నమ్మి.. రూ.4500 కోట్లా?

ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బాహుబలి తర్వాత ఆయన మార్కెట్ రేంజ్ పెరిగిన మాట వాస్తవమే అయినా, ప్రతీ సినిమాకు వందల కోట్ల బిజినెస్ జరగడం అనేది చిన్న విషయం కాదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న ఐదు సినిమాలు బడ్జెట్ పరంగానే కాదు, బిజినెస్ పరంగా కూడా భారీగానే ఉన్నాయి. అయితే ఈ సినిమాలపై మార్కెట్ లో వినిపిస్తున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. ముందుగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజా సాబ్' పై బయట బజ్ కాస్త తక్కువగానే ఉన్నా, హారర్ కామెడీ జానర్ కాబట్టి సేఫ్ జోన్ లోనే ఉంది. దీనికి దాదాపు రూ. 400 కోట్ల వరకు బిజినెస్ జరిగే ఛాన్స్ ఉందట. ఇక హను రాఘవపూడి 'ఫౌజీ' సినిమా వార్ డ్రామాగా వస్తోంది. దర్శకుడికి ఉన్న క్లాస్ ఇమేజ్, ప్రభాస్ మాస్ ఇమేజ్ కలిస్తే.. ఈ సినిమా మీద ట్రేడ్ లో రూ. 600 కోట్ల వరకు అంచనాలు ఉన్నాయి. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ఇక అసలైన మార్కెట్ పెద్ద సినిమాల దగ్గరే ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కు పార్ట్ 1 సక్సెస్ బాగా ప్లస్ అవుతుంది. ఆ హైప్ తో ఈజీగా రూ. 800 నుంచి 900 కోట్ల బిజినెస్ ఆశించవచ్చు. అలాగే సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమాపై ఉన్న క్రేజ్ వేరు. ఈ కాంబినేషన్ కున్న డిమాండ్ దృష్ట్యా రూ. 1200 కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యం లేదు. వీటన్నింటిలో పెద్దది 'కల్కి 2'. మొదటి భాగం గ్లోబల్ గా ఆడింది కాబట్టి, రెండో భాగం బిజినెస్ అంతకు మించి ఉండబోతోంది. రైట్స్ పరంగా చూసుకుంటే ఇది రూ. 1350 కోట్ల మార్కును టచ్ చేసే అవకాశం ఉంది. ఇలా చూస్తే ప్రతీ సినిమా తనదైన స్థాయిలో మార్కెట్ ను సెట్ చేసుకుంటూ పోయేలా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం వినిపిస్తున్న ప్రాథమిక అంచనాలు మాత్రమే. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఈ ఐదు సినిమాల మొత్తం లెక్కలు ఒకసారి గమనిస్తే అసలు విషయం అర్థమవుతుంది. రాజా సాబ్ నుంచి కల్కి 2 వరకు ప్రభాస్ లైనప్ లో ఉన్న సినిమాలన్నింటినీ కలిపి చూస్తే.. రాబోయే రోజుల్లో ప్రభాస్ మీద జరగనున్న టోటల్ బిజినెస్ లెక్కలు మారుతున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ ఐదు సినిమాల మొత్తం బిజినెస్ దగ్గర దగ్గర రూ. 4000 వేల నుంచి 4500 కోట్ల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక హీరో మార్కెట్ ఈ రేంజ్ లో ఉండటం విశేషమే. అయితే ఇంత భారీ బిజినెస్ జరగడం ఎంత గొప్పో, అంతే రిస్క్ తో కూడుకున్న పని కూడా. ఏ చిన్న తేడా వచ్చినా బయ్యర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కాంబినేషన్ల క్రేజ్ మీదే కాకుండా కంటెంట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటేనే ఈ నెంబర్లు సాధ్యమవుతాయి. మరి బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఈ టార్గెట్ ను ఎలా రీచ్ అవుతారో, ఈ 4500 కోట్ల మార్కును ఎలా జస్టిఫై చేస్తారో వేచి చూడాలి.



# రిసార్ట్ లో ప్రగ్యా హొయలు.. హాట్ ట్రీట్ కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!



ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించిన ఈమె.. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయాన్ని అందుకున్న ఈమె.. క్రమంగా మోడల్గా ఎదిగింది. కళా , సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం లభించింది . కాలక్రమేనా మోడల్గా అవతరించిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని.. మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను సొంతం చేసుకుంది. మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, డాబర్ వాటిక, ఎఫ్బిబి, రిలయన్స్ డిజిటల్ వంటి పాపులర్ బ్రాండ్స్ కు అంబాసిడర్ గా కూడా పనిచేసింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఇక మరొకవైపు సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. 2015లో ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో చిత్రాలు చేసి సినీ రంగంలోకి అరంగేట్రం చేసింది. అలా 2015లో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచే సినిమాలో హీరోయిన్గా నటించి భారీ పాపులారిటీ అందుకుంది. అంతేకాదు ఇందులో ఉత్తమ నటన కనబరిచినందుకు ఈమెకు ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా లభించింది. అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com